
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 09, ఆగష్టు 2025 | 16 పేజీలు

2వ పేజీలో...

## ఊరూరా.. భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

### ఆలయాలకు పోటెత్తిన మహిళలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: హైందవ సాంప్రదాయంలో మహిళలోకానికి శ్రావణ మాసం అత్యంత పరమ పవిత్రమైనది. పూజలు, వ్రతాలు,




# భద్రత లేని ఖాకీ.. బతుకులు

## ఎక్కడ ఏడాది కొలువు చెయ్యనివ్వరు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ శాఖలో అధికారుల ఉద్యోగ భద్రతకు అవకాశం లేకుండాపోయింది.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తామని ఎన్నికల ముందు చెప్పి, అధికారంలోకి వచ్చి ఉద్యోగులకు మొండి చేయి చూపిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై ఇప్పటికే ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఇదిలా ఉంటే పోలీస్ శాఖలో అధికారుల బదిలీలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఎప్పుడూ పోస్టింగ్ ఉడుతుందో తెలియని పరిస్థితుల్లో భద్రత లేని బతుకులు నెట్టుకొస్తున్నారు. కరీంనగర్ కమిషనరేట్ లో ఉద్యోగ భద్రత లేని అధికారులు ఎప్పుడెప్పుడు ఇక్కడినుండి బయట పడదామా అన్నట్లు కాలం నెట్టుకొస్తున్నారు. ప్రజాప్రతి నిధుల జేబుల్లో కాసులుగా మారుతున్న ఖాకీల పోస్టింగ్ లపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం....

**భద్రత కరువు:**

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ జిల్లాల్లో పనిచేసేందుకు ఒకప్పుడు పోలీస్ అధికారులు ఉత్సాహం చూపించేవారు. అందులో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో పనిచేసిన అధికారులకు ఎక్కడికి వెళ్లినా మంచి గుర్తింపు, గౌరవం వారికి ఉండేది. స్వరాష్ట్రం సిద్ధించాక అప్పుడు ఏర్పడిన ప్రభుత్వం పోలీస్ శాఖకు ఉన్న గౌరవాన్ని, గుర్తింపును పెంచకపోగా ప్రజాప్రతినిధుల చేతుల్లో పోస్టింగులు పెట్టి కీలుబొమ్మలుగా మార్చింది. లీడర్లు లెటర్లు ఇస్తే తప్ప పోస్టింగ్స్ చేయలేని పరిస్థితి అప్పటి ప్రభుత్వం కల్పించి పోలీస్ శాఖపై ప్రజల్లో ఉన్న భయాన్ని పోగొట్టింది. దశాబ్ద కాలం పాటు లీడర్ల చేతులు పోస్టింగ్ లో ఉన్న కనీసం ఉద్యోగ భద్రత ఉండేది. అధికారులను కనీసం రెండేళ్లు పూర్తయిన తర్వాతే బదిలీ

2 లో..






# పండుగ పూట ఆర్టీసీ బాదుడు

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అదును చూసి, పండుగపూట ప్రయాణికులపై అదనంగా పాత చార్జీల కంటే అదనంగా 1.5 చార్జీలు పెంచి, 7వ తేది గురువారం నుండి ఈ నెల 12వ తారీఖు వరకు అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వదినం, శనివారం రాఖీ పండుగ, ఆదివారం సెలవు కావడంతో వరసగా మూడు రోజులు సెలవులు రావడంతో సుదూర ప్రాంతాల నుండి పట్టణాలకు, గ్రామాలకు మహిళలతో పాటు పురుషులు తరలివస్తుండడంతో హైద్రాబాద్ నుండి అటు రైళ్లలో గానీ, ఇటు అర్టీసీ బస్సుల్లో హైద్రాబాద్ వరంగల్, హన్మకొండ, తొర్రుర్, మహబూబబాద్, వరకు ఇటు హైద్రాబాద్ నుండి హుజురాబాద్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, కోరుట్ల, మెట్‌పల్లి, పెద్దపల్లి, మంచిర్యాల్, బెల్లంపల్లి, ఆదిలాబాద్ రూట్లలో ప్రయాణికుల రద్దీ వీపరితంగా ఉండడంతో ఆర్టీసీ అధికార యంత్రాంగం అధిక శాతంలో బస్సుల సంఖ్య పెంచే బదులు ఉన్న పాత టికెట్ ధరలపై అనదంగా 1.5 రేట్లు పెంచి ఆర్టీసీ యాజమాన్యం అందినకాడా దండుకుంటుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

- ఆడపడుచులకు ఎక్స్‌ప్రెస్ బస్సులు అంతంత మాత్రమే..
- అన్ని సూపర్ లక్సరీలు, డిలక్స్‌లే..
- ఉన్న చార్జీలకు 1.5 పెంపు.. ప్రయాణికులపై భారం..

2 లో..



# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక దోపిడీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక దోపిడీ జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం మంచి ఉద్దేశముతో పేదలు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసిన విషయం తెలిసిందే. మొత్తం మండలానికి 800 పై చిలుకు ఇండ్లు మంజూరి కాగా, కొన్ని

2 లో..

# ఇద్దరు అధికారులు సరెండర్

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం
- కొరడా ఝుళిపించిన కలెక్టర్
- అలసత్వం ప్రదర్శించిన ఎవరికైనా ఇది తప్పదని హెచ్చరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిం చిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ లను జిల్లా కలెక్టర్ !! స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ తెలిపారు.

2లో...

## భద్రత లేని ఖాకీ బతుకులు

(మొదటి పేజీ తరువాయి..)

చేసి మరొకరికి అవకాశం కల్పించేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భద్రత అనే మాటే పోలీస్ శాఖలో కరువైంది. ఏ లీడర్ ను పట్టుకొని ఏ పోస్టింగ్ వెళ్లిన ఎన్ని రోజులు ఉంటామో తెలియని పరిస్థితిలో అధికారులు విధి నిర్వహణ చేయడం కత్తి మీద సాములా మారింది. దీనికి తోడు కాసులు ఉంటే తప్ప కనికరించని లీడర్లు పోస్టింగ్లు ఇచ్చిన ఎప్పుడు పక్కన పెడతారో అనే భయంతో పోలీసు అధికారులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఏడాదిన్నర కాలంలో కరీంనగర్ జిల్లాలో ఏ ఒక్క పోలీస్ అధికారి కనీసం ఏడాది పని చేసిన దాఖలాలు లేవంటే పోలీస్ అధికారుల పోస్టింగ్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.

### పోస్టింగ్... ఉస్టింగ్...:

ఏళ్ల తరబడిగా వరంగల్ జోన్ అంటే క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన అధికారులు లీడర్ల చుట్టూ తిరుగుతూ పోస్టింగ్ల కోసం పైరవీలు చేస్తున్నారు. తనకు పోస్టింగ్ దక్కడం కోసం కాసులు చెల్లిస్తున్న అధికారులు అక్కడ పనిచేస్తున్న అధికారినీ ఏక్షణమైనా ఉస్టింగ్ చేయించేందుకు కూడా వెనకాడడం లేదు. లీడర్లు అడిగినన్ని డబ్బులు ఇస్తూ పోస్టింగ్ ల కోసం ప్రకులాడుతున్న అధికారులు, నిజాయితీ కొలమానంగా లేని ప్రజాప్రతినిధుల ప్రాంతాల్లో పనిచేయలేమని గుర్తించలేకపోతున్నారు. పదోన్నతి వచ్చేలోపు ఒక్క పోస్టింగ్ అయిన చేసి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్ష ఒకవైపు.. నిజాయితీగా కష్టపడే అధికారులకు లీడర్లు మొండి చేయి చూపుతుండడంతో పోస్టింగులు లేక కరీంనగర్ కమిషనరేట్ లో పనిచేసేందుకు నిరాసక్తత చూపుతున్నారు. కరీంనగర్ కమిషనరేట్ లో వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, మహిళా పోలీస్ స్టేషన్, మానకొండూరు, హుజురాబాద్, జమ్మికుంట స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు ఉండగా, కరీంనగర్ రూరల్, చొప్పదండి, తిమ్మాపూర్, హుజురాబాద్ రూరల్, జమ్మికుంట రూరల్ సర్కిల్ కేంద్రాలుగా ఉన్నాయి. ఈ సర్కిల్లో పరిధిలో 10 పోలీస్ స్టేషన్లో ఉండగా స్టేషన్ హౌస్ ఆఫీసర్లుగా సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పనిచేస్తున్నారు. ఇన్స్పెక్టర్ ,సబ్ ఇన్స్పెక్టర్ మొత్తం పోస్టులు కలిపి 22 ఉండగా కమిషనరేట్లో గత ఏడాదిన్నర కాలంలో ఏ ఒక్క అధికారి కూడా ఏడాది పని చేసిన దాఖలాలు లేవు. సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ వారికి పోస్టింగ్లు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపకపోవడంతో కమీషనరేట్ లో పనిచేసేందుకు పోలీస్ అధికారులు వెనకాడుతున్నారు. కరీంనగర్ రూరల్ ఏసిపి పోస్టు ఖాళీగా ఉండి నెలరోజులు గడిచిన కనీసం ఎవరికి పోస్టింగ్ ఇవ్వలేకపోతున్నారు. గతంలో ఐపీఎస్ స్థాయి అధికారిని ఏసీపీగా నియమించిన పాలకులు ఇప్పుడు కనీసం పోస్టింగ్ కూడా భర్తీ చేయలేకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రజాప్రతినిధుల కాసుల కక్కుర్తికి గాల్లో దీపంగా మారిన పోలీస్ అధికారుల పోస్టింగ్ లు పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత దిగజారుస్తున్నాయి. లీడర్లు వారికి అనుకూలమైన అధికారులను నియమించుకోవడం ఆనవాయితీగా ఉండేది. ఇప్పుడు అదంతా పక్కనపెట్టి జేబులు నింపుకోవడం పరమావధిగా పోస్టింగ్లు కల్పిస్తుండడంతో పోలీసు అధికారుల పోస్టింగ్స్ కి భద్రత లేకుండా పోయింది. ఉన్నతాధికారులు కూడా కిందిస్థాయి అధికారులు పనితీరు కొలమానంగా అవకాశం కల్పించాలని సూచించే అవకాశం కూడా లేకపోయింది. నిజాయితీగల అధికారులకు పోస్టింగ్ కల్పించకపోవడం అసమర్థత అయితే తప్పులు చేసిన అధికారులను క్రమశిక్షణ చర్యల నుంచి కాపాడుతుండడం ఉన్నతాధికారుల పనితీరుపై కూడా అనుమానాలు తలెత్తుతున్నాయి. నిజాయితీ ,పనితీరు కోలమానంగా లేని చోట పని చేయలేమని ఇప్పటికే చాలామంది అధికారులు కరీంనగర్ కమిషనరేట్ వదిలి ఇతర జిల్లాలకు పోస్టింగ్స్ కోసం పరుగులు తీస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అప్రతిష్టపాలు అయ్యే అవకాశం లేకపోలేదు...

## పండుగపూట.. ఆర్టీసీ చార్జీల బాదుడు..

(మొదటి పేజీ తరువాయి..)

హైద్రాబాద్ నుండి హుజురాబాద్కు 370 రూపాయల చార్జీ ఉండగా అదనంగా 1.5 ధరలు పెంచి 560 రూపాయలు వసూలు చేస్తున్నారు. హైద్రాబాద్ నుండి కరీంనగర్కు 380 రూపాయలకు బదులుగా టికెట్ అదనంగా 100 రూపాయలు పెంచి, గురువారం మద్యాహ్నం నుండే అదనపు చార్జీలు వసూలు చేస్తుండడంతో ఆర్టీసీ యాజమాన్యం విమర్శలు ఎదుర్కొంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద అర్డినరీ, పల్లెవెలుగు, సూపర్ ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలకు ఉన్న ఆధార్కార్డు ఆధారంగా ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఇక్కడ ఆర్టీసీలో జరుగుతున్న కొసమెరుపు వరలక్ష్మి వ్రతాలకు ఇండ్లకు వెళ్లి నోముకునే మహిళలకు తమ సొదరులకు రాఖీలు కట్టేందుకే వెళ్లే మహిళలకు వారు ప్రయాణించే వేలాది మహిళల సంఖ్యకు తగ్గట్టుగా ఆర్టీసీ యాజమాన్యం ఎక్కడ కూడా మహిళలకు ఉచితంగా ప్రయాణించే బస్సులను అదనంగా వేయకపోవడంతో ఆ బస్సుల్లో మహిళ ప్రయాణికుల రద్దీని తట్టుకోలేక మహిళలు, పురుషులు సెమి లక్సరీ, డిలక్స్లు, రాజధాని బస్సులను మహిళలు ఆశ్రయిస్తున్నారు. దీనితో అదనుచూసిన ఆర్టీసీ యాజమాన్యం పాత చార్జీలకు అదనంగా 1.5 టికెట్ ధరలను పెంచడంతో 150 - 250రూపాయల వరకు ఒక్కొక్క ప్రయాణికుడిపై భారం పడుతుందని మహిళ ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. హైద్రాబాద్ నుండి డిలక్స్ బస్సులో తొర్రూర్ వెళ్లేందుకు ఇద్దరు భార్యభర్తలు ఎక్కారు. పాత టికెట్ 220 ఉండగా, ఒక్కొక్కరికి 330 రూపాయల చొప్పున 660 రూపాయలు వసూలు చేయడంతో ఆ మహిళ ప్రభుత్వంపై తమ నిరసనను వ్యక్తం చేసింది. ఇలాంటి మహిళలు ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న చార్జీల పెంచడం నిర్ణయంపై సర్వత్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

### సూపర్ లక్సరీ బస్సులే.. 50శాతం ఎక్కువ వసూళ్లు..

హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి మూడు సూపర్ లక్సరీ బస్సులు హైద్రాబాద్కు నడుస్తుండగా, గత మూడు రోజులుగా అదనంగా 50శాతం చార్జీలు వసూలు చేస్తున్నారు. కరీంనగర్, వరంగల్, హన్మకొండ, గోదావరిఖని, మంచిర్యాల లాంటి ప్రాంతాల నుండి అదనంగా సూపర్ లక్సరీ, డిలక్స్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం స్పెషల్ బస్సులను వేసి అదనంగా 50శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. రద్దీకి తగినట్లుగా ఎక్స్ప్రెస్ బస్సులు లేకపోవడం మహిళలు ప్రయాణించే అవకాశం కోల్పోవడంతో సూపర్ లక్సరీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆధార్ కార్డు కల్గిన మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చిన ప్రభుత్వం ఈ సమయాన్ని అదునుగా చూసుకుని 50శాతంగా అదనంగా చార్జీలు వసూలు చేయడాన్ని, ఆడపడుచుల నెత్తిన శతగోపం పెట్టినట్లు కాదా..? అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాఖీ పండుగ వేళ పుట్టింటికి వెళ్లి సొదరులకు రాఖీలు కట్టే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధార్కార్డులకు తగినట్లుగా ఎక్స్ప్రెస్ బస్సులను పెంచకపోవడం ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమన్నారు. ఇప్పటికైన ఈ నాలుగు రోజులు మహిళల ప్రయాణికుల రద్దీని గుర్తించి, అదనంగా ఎక్స్ప్రెస్ బస్సులను పెంచాలని మహిళలోకం డిమాండ్ చేస్తుంది. అవకాశాన్ని ఆర్టీసీ యాజమాన్యం అదును చూసి ఆర్థికంగా బలపడడానికి చేసిన ప్రయత్నం ఎంత ముఖ్యమో.. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు మరిన్ని అదనపు ఎక్స్ప్రెస్లు వేసి మహిళ ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని పలువురు మహిళలు హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్లో ప్రభాతవార్తకు మొరపెట్టుకున్నారు. ఇప్పటికైన రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం మహిళల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని ఎక్స్ప్రెస్ బస్సుల సంఖ్య పెంచి, మహిళలకు సానుకూలంగా ప్రయాణం సాగేవిధంగా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక దోపిడీ

ప్రారంభ దశలో ఉండగా, మరికొంత మంది లబ్ధిదారులు బెస్మెంట్ వరకు పూర్తి చేసుకొని మొదటి బిల్లు కూడా పొందారు. పేదల ఇండ్ల కళ నెరవేరడానికీ దాదాపు 5 లక్షల రూపాయలతో వ్యయమతో నిర్మించవచ్చని ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమం తీసుకుంది. కాని గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు తడిసి మోపెడు అవుతుందని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వ రుసుము లేకుండా ట్రాక్టర్ యజమానులు ఇసుకను తక్కువ రేటుకు అందించాలనే నిబంధన ఉన్న అందినకాడికి దోచుకుంటున్నారు. మానేరు చెంత ఉన్న గ్రామాల ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా మరి ఇసుక ధర స్మగ్లర్లు అమాంతం పెంచారు. నాలుగు నుండి ఐదు కిలో మీటర్ల దూరం ఉన్న గ్రామాల లబ్ధిదారుల వద్ద ఇసుకా సురులు 2వేల 500 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇదేమని అడిగితే అధికారులకు అమ్యామ్యాలు ఇవ్వాలని నేరుగా ఇసుక స్మగ్లర్లు చెప్పడం విశేషం. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక పేరుతో రెవెన్యూ కార్యాలయములో టోకెన్ తీసుకొని స్మగ్లర్లు ఇసుకను సరి హద్దులు దాటిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కార్యాలయం నుండి రోజులో ఒక టోకెన్ తీసుకొని సమయం దాటినా ఇసుక ట్రాక్టర్లు యదేచ్ఛగా నడుస్తున్న పట్టించుకునే నాదుడు కరువయ్యాడు. మండల సరి హద్దు గ్రామాల ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక బంగారంగా తయారైంది. ఒక్కో ట్రిప్ ఇసుక 3 నుండి 4 వేల వరకు ధర పలుకుతుంది. దీన్ని బట్టి ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడానికి పట్టే ఇసుకకు దూర గ్రామాల వారికి దాదాపు 50 వేల రూపాయలు దాటుతుందని లబ్ధిదారులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా రిజిస్ట్రేషన్ నంబర్ లేని ట్రాక్టర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లతో కూడా ఇసుక రవాణా చేస్తున్న పట్టించుకునే నాధుడు కరువు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుక స్మగ్లర్ల దోపిడీని ఆపాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఇద్దరు అధికారులు సరెండర్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్ డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం , టి యు ఎఫ్ ఐ డి సి తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం కారణంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్ సేవలను సరెండర్ చేస్తూ ఆయన స్థానంలో మరొక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను నియమించవల్సిందిగా పబ్లిక్ హెల్త్ !! మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ - ఇన్ - చీఫ్ ను కోరినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవల్సిన పారిశుద్ధ్య పనులను అమలు చేయడంలో నిరక్ష్యంతో పాటు తనకు కేటాయించిన డివిజన్ లలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినందుకు సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్ ను సరెండర్ చేస్తూ తన స్థానంలో మరొక సానిటరీ ఇన్స్పెక్టర్ ను నియమించాలని సి !! డి ఎం ఎ ను కోరినట్లు తెలిపారు.

## ఊరురా.. భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు..

(మొదటి పేజీ తరువాయి..)



నోములకు శుభకార్యక్రమాలకు పవిత్ర మాసంగా మహిళలు అనేక వ్రతాలు చేపడుతారు. అందులో అతి ముఖ్యమైనదిగా భావించే శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతాలు నోముకుంటారు. అందులో భాగంగానే శుక్రవారం నాడు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల పరిధిలో మహిళలు ఊరురా వరలక్ష్మి వ్రతాలు నోముకుని, వారికి సమీపాన ఉన్న ఆలయాలకు పొటెత్తారు. జమ్మికుంట పట్టణ శివారులోని శ్రీ లలితా త్రిపుర దేవి ఆలయంలో, శివాలయంలోని భద్రకాళి విశాలక్షి, సంతోషిమాత ఆలయాలలతో పాటు నియోజకవర్గంలోని మండల కేంద్రాలు, గ్రామాలలో వరలక్ష్మి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మహిళలు అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. పూజల అనంతరం మహిళలు ఒకరికొరు పసుపు, కుంకుమలు, పండ్లు పూజ ద్రవ్యాలను తమలపాకుల్లో పెట్టి ఇస్తినమ్మ వాయనం, పుచ్చికుంటినమ్మ వాయనం అంటూ ఘనంగా వాయనాలు ఇచ్చుకున్నారు. అనేక ఆలయాలలో మహిళలు ప్రత్యేకమైన ముడుపులు కట్టి అమ్మవార్లను వేడుకున్నారు. ఎక్కడ చూసిన ఆలయాలలో మహిళల కోలాహాలం కనిపించింది. వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలు మంగ సమేత లక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్

సంతోషిమాత ఆలయం, శ్రీ కన్యాక పరమేశ్వరి ఆలయం, సింగాపూర్లోని వెంకటేశ్వర ఆలయం, హుజురాబాద్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాలకు మొక్కులు చెల్లించుకోవడానికి మహిళలు బారులు తీరారు. వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ అమ్మవారి ఆలయాలలో మహిళలు, పిల్లలు వరలక్ష్మి వ్రత నోములు నోముకున్నారు. ఆలయాల ప్రధాన అర్చకులు కళ్యాణ్రాం శర్మ, డింగరి హరికృష్ణమాచార్యులు, గుడవర్తి శ్రీనివాసశర్మ, కిషోరాచార్యులు, శేషం రామాచార్యులు, శేషం వంశీధర చార్యులతో పాటు అనేక ఆలయాలలో వరలక్ష్మి వ్రత నోములు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడ చూసిన ఆలయాలలో మహిళలు మంగళహారతులతో దర్శనమిచ్చారు. హుజురాబాద్లో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వరలక్ష్మివ్రత నోములు నిర్వహించారు.

# కేంద్రం 43శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

-రాష్ట్రపతి వద్ద పెండింగ్ ఉన్న బిల్లును పూర్తి చేయాలి
-స్థానిక సంస్థల ఎన్నికలకు కేంద్రం సహకరించాలి
-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక ఎన్నికలకు సహకరించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీమంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం భారత రాష్ట్రపతి అన్నారుతెలంగాణ రాష్ట్రానికి సంబంధించి సామాజిక న్యాయం కల్పంలో భాగంగా ఓబీసీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 29 శాతం కు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభలో బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్ కు నివేదిస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపి 4 నెలలు గడుస్తుంది అన్నారుసెప్టెంబర్ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ జాప్యం తో కేంద్రం నుండి వచ్చే రూ. 1500 కోట్లు నష్టపోయే ప్రమాదముంది.2018 లో గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టం అమలు చేసింది. స్థానిక సంస్థల్లో 50 శాతం మించకుంట చట్టం చేసింది.50 శాతం సీలింగ్ తొగించేలా సీఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంఆర్డినెన్సు జారీ చేయాలని సంకల్పించింది.ఆర్డినెన్సు జారీ కోసం గవర్నర్కు నివేదించగా, గవర్నర్ ఆమోదించకుంట రాష్ట్రపతికి పంపించారు. స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉంది.ప్రజాస్వామ్యబద్ధం ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం, ప్రతినిధి, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతి నీ కలిసేందుకు అనుమతి కోరగా సమయం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యం లో ఇంత కన్నా అవమానం ఏదీ ఉండదు..భారత ప్రజాస్వామ్య విధానాన్ని ప్రపంచమే హర్షిస్తున్నది.సామాజిక న్యాయం కల్పనలో భాగంగా ముఖ్యమంత్రి రాష్ట్ర పతిని కలిసేందుకు ప్రయత్నం చేస్తే రాష్ట్రపతి సమయం ఇవ్వడం పోవడం..దురదృష్టకరం.. అప్రజాస్వామికం.రాష్ట్రపతిని కలిసేందుకు అనుమతి ఇవ్వకపోవడం నాలుగు కోట్ల ప్రజల అధినేత రేవంత్ రెడ్డి నీ కాదు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్లు.తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో భాగమా కాదా చెప్పాలి..రామచంద్ర రావు న్యాయకోవిదుడు రిజర్వేషన్ కోసం కొత్త గా కలిపిన కులం ఏదైనా ఉన్నదా..చెప్పాలి..భారత దేశంలో మత పరమైన రిజర్వేషన్ కల్పించే అవకాశం లేదు. బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో స్పష్టంగా సామాజికంగా వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని చెప్పారు.మైనారిటీ లలో సామాజిక వెనకబాటు కు గురి



అవుతున్న వర్గాలకు రిజర్వేషన్ 4 శాతం అమలు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో సామాజికంగా వెనకబడిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ సుప్రీం కోర్టు అనుమతించింది.రిజర్వేషన్ 29 శాతం నుండి 42 శాతం పెంచితే 13 శాతం మాత్రమే పెరుగుతుందిగతంలో ఉన్న 29 శాతం రిజర్వేషన్ స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే..హిందూ సామాజిక వెనకబాటు గురైన వారికి(25+11.20)36.20 శాతం రిజర్వేషన్ అమలు అవుతుంది .ముస్లింలకు 1.80 శాతం రిజర్వేషన్ పెరుగుతుంది. ముస్లింలకు మొత్తం 5.80 రిజర్వేషన్ విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే అమలు అవుతుంది.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కులాల వారీగా వర్గీకరణ లేదు అని గమనించాలి.ముస్లింలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలు కాదు అనే విషయాన్ని గమనించాలి.. బీజేపీ నాయకులు సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలి.ఇందిరా సహాని కేసు 50 శాతం మించకూడదు అని చెప్పినా 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ తెలంగాణ రాష్ట్రంలో గతంలోనుండే29 శాతం బీసీ,ఎస్సీ 15 శాతం, ఎస్టీ 10 శాతం మొత్తం 54 శాతం అమలు చేస్తున్నారు.ప్రత్యేక పరిస్థితుల్లో 50 శాతం మించవచు అని స్పష్టంగా పేర్కొన్నారు.తమిళనాడు 69 శాతం అమలు చేస్తుంది.9 వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేయాలి..కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ఎక్కడ పేరు వస్తాదో అని రిజర్వేషన్ అమల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు.రాష్ట్రపతికి, కేంద్ర మంత్రికి వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాం..ఇకనైనా 50 శాతం సీలింగ్ తొలగించే42 శాతం రిజర్వేషన్ బిల్లు యధావిధిగా ఆమోదించాలి.స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం తో 1500 కోట్ల నిధులు కోల్పోతాం..రాష్ట్ర అత్యున్నత కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలి..అని మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ నందయ్య చలిగల రాజేందర్ దుర్గయ్య రాధా కిషన్ రావు రమేష్ బాబు గా జులు రాజేందర్ మన్సూర్ , సురేందర్, రఘువీర్ గౌడ్ స్వామి రెడ్డి తదితరు పాల్గొన్నారు

# పెళ్లయిన మూడు రోజులకే మృత్యు ఒడిలోకి పెళ్లికూతురు

-రోడ్డు ప్రమాదంలో కొత్త పెళ్లికూతురు మృతి
-భర్తకు స్వల్ప గాయాలు
-రుక్మాపూర్ లో విషాదఛాయలు
-రెండు కుటుంబాలలో కన్నీటి రోదనలు

చొప్పదండి ప్రభాతవార్త:



సూర్యచంద్రుల సాక్షిగా, ముత్యాల పందిరిలో వేదమంత్రాలు చదవగా, మూడుముళ్ల బంధముతో, వేయి జన్మల బంధంగా, ఏడడుగులు నడవగా, పెద్దలంతా కలిసి శతమానం భవతి అని ఆశీర్వచనాలను అందజేసి దీవించిన ఆ పెళ్లి జంటకు విషాదఛాయలు అలముకున్నాయి పెళ్లి అయిన మూడు రోజులకే కొత్త పెళ్లికూతురు రోడ్డు ప్రమాదం మృత్యు రూపంలో కబలిం చింది తాను అక్కడికక్కడే మృతిచెందగా భర్తకు మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి కొత్తగా పెళ్లయిన పెళ్లికూతురు ఇంట్లో పెళ్లి కొడుకు ఇంట విషాదఛాయలు నెలకొని కన్నీటి రోదనలు విన్నంటాయి వివరాల్లోకి వెళితే చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని లత నరసయ్య దంపతుల కూతురు అఖిల వివాహము ఈనెల 6న వెల్గటూర్ మండల పరిధిలోని లొత్తునూరు గ్రామానికి చెందిన చిరుత పుష్పలత ఉత్తరయ్య దంపతుల కుమారుడు రాజుతో వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు పెళ్లి పెద్దలంతా ముచ్చటైన ఈ జంటను తలంబ్రాల సాక్షిగా వారిని ఆశీర్వదించారు పెళ్లి పందిరిలో వేదమంత్రాల సాక్షిగా ఇదంతా కలగానే మిగిలిపోయింది శుక్రవారం కొత్తగా వివాహం అయిన పెళ్లికూతురు అఖిలకు తిమ్మాపూర్ లోని ఒక కళాశాలలో పీజీ సెట్ ప్రవేశ పరీక్ష ఉండడంతో తన భర్త వాహనంపై పరీక్ష రాయడానికి వెళ్ళింది పరీక్ష రాసి తిరిగి వస్తున్న సమయంలో తిమ్మాపూర్ లోని రాజీవ్ రహదారిపై గుర్తుతెలియని వాహనము ఢీకొనడంతో అఖిల అక్కడికక్కడే మృతి చెందారు. తన భర్త చిరుత రాజుకు మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి దీంతో మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామములో పెళ్లికి కట్టిన తోరణాలు ఆరకముందే కన్న కూతురు మృత్యు ఒడిలోకి చేరిందన్న చేదు వార్త ఆ దంపతులు బంధువులు స్నేహితులు జీర్ణించుకోలేక కన్నీటి రోదనలు విలపిస్తున్నారు శుక్రవారం ఉదయం రుక్మాపూర్ లోని పెళ్లికూతురు ఇంట్లో నల్లపూసలు కార్యక్రమం ఉండడంతో ఉదయం పరీక్ష రాసి వచ్చిన తర్వాత నల్లపూసల కార్యక్రమాన్ని నిర్వహించుకుందామని అనుకొని తిమ్మాపూర్ కు పరీక్ష రాయడానికి ఆ దంపతులు బయలుదేరగా కొత్తగా పెళ్లి అయిన ఆ పెళ్ళికూతురు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది.ఎవరిని కలిపినా కన్నీటి చుక్కలు నేల రాలుతున్నాయి

## ఏఎంసి కార్యదర్శిని కలిసిన వ్యాపారులు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్ రావును శుక్రవారం జగిత్యాల మ్యాంగో ట్రేడర్స్అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అమీన్ ఆధ్వర్యంలో వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా మార్కెట్లోని పలు సమస్యలను వ్యాపారులు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాంగో ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



# వృద్ధురాలు హత్య కేసు ఛేదన

-వివరాలు వెల్లడించిన జగిత్యాల జిల్లా డీఎస్పీ రఘుచందర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఇటీవల జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన మేనేని ప్రేమలత భర్త మురళీధర్ రావు 67 సంవత్సరాలు కులం వెలమ వృద్ధురాలు బుధవారం రోజున రాత్రి హత్యకు గురికాగా హత్యకు గల వివరాలు శుక్రవారం రోజున కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే మృతురాలు ప్రేమలతను అదే గ్రామానికి చెందిన సురభి రఘునందన్ రావు తండ్రి తిరుపతి రావు వయస్సు 48 సంవత్సరాలు కులం వెలమ అనే వ్యక్తి పాత కక్షల కారణంగా హత్య చేసినట్లు డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు. మృతురాలు నేరస్తునికి అత్తమ్మ వరుస అవుతుందని నేరస్థుడు రఘునందన్ రావు కనిపిస్తే మృతురాలు అతన్ని బూతు మాటలు తిట్టేదని ఈ విషయంపై గతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినట్లు పంచాయతీలో పెద్దమనుషులు నేరస్థుడుదే తప్పు అని మృతురాలు ప్రేమలతకు క్షమాపణ చెప్పిపించినట్లు తెలియజేశారు. మరల అదేవిధంగా నిందితుడు రఘునందన్ రావు ను మృతురాలు తిట్టడంతో నేరస్తుడు మృతురాలపై కక్ష పెంచుకొని ఆమెను చంపితేనే నా సమస్య తీరుతుందని నిర్ణయించుకుని సమయం కోసం వేచి చూస్తూ ఈనెల 6వ తేదీ బుధవారం రోజున మృతురాలు ప్రేమలత తన అవసర పనుల నిమిత్తం జగిత్యాలకు వెళ్లి తిరిగి నాచుపల్లి గ్రామంలోని బస్టాండ్ లో దిగి తమ ఇంటికి వెళుతుండగా అదే సమయంలో నేరస్థుడు తన పౌల్ట్రీ ఫార్మ్ వద్దకు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో మృతురాలు మళ్లీ అతడిని తిట్టడంతో ఆగ్రహానికి గురై పాత గొడవలను మనసులో పెట్టుకొని మృతురాలుని చంపాలని అక్కడే గల కర్రతో ఆమెపై దాడి చేయడంతో పాటు బండరాయిని మృతురాలుపై వేసి చంపినట్లు అనంతరం రోడ్డుపై నుండి లాక్కొని వెళ్లి ఇంటి ముందు గల నీళ్లు లేని బావిలో పడేసినట్లు డీఎస్పీ రఘు చందర్ తెలియజేశారు. నిందితుని వద్ద నుండి రక్తపు మరకల బనియన్, ప్యాంట్, చెప్పులు, మొబైల్ ఫోన్, హీరో ఫ్యాషన్ ప్లస్ ద్విచక్ర వాహనం ఏపీ 15 క్యూ 5708, దాడి చేసిన కర్రను స్వాధీనం చేసుకున్నట్లు తమ వివరాలలో తెలిపారు. ఈ సమావేశంలో మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ స్టేషన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుండె పోటుతో యువకుడు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన కొండపాక మహేష్ గుండెపోటుతో మరణించాడు. మహేష్ పరకాల ఆర్డివో ఆఫీస్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. ఆఫీస్ ముగిసిన తర్వాత ఇంటికి చేరుకున్న మహేష్ కు ఛాతీ నొప్పి రావడంతో అనుమానంతో హన్మకొండ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతుండగా రాత్రి 10.30 గంటల సమయంలో మరణించాడు. మహేష్ మరణవార్త విని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదం చెందారు. మహేష్ స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి అని, అతని మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని గ్రామస్తులు తెలిపారు. మహేష్ కు భార్య, రెండేళ్ల కుమారుడు, ఐదు నెలల కుమార్తె ఉన్నారు. స్థానికులు గ్రామస్తులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక యువతి ఆత్మహత్య

చొప్పదండి ప్రభాత వార్త:

పెద్దలు కుదుర్చుల పెళ్లి ఇష్టం లేని ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడింది పోలీసులు స్థానికులు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణానికి చెందిన వనపర్తి సంధ్య కు పెద్దలు పెళ్లి నిత్యం చేశారు మరో వారం రోజుల్లో పెళ్లి ఉండగా ఆ పెళ్లి ఇష్టం లేక యువతి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది యువతి తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జోగన్ పల్లి శాఖ రక్షాబంధన్ వేడుకలను స్థానిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మైపాల్ రెడ్డి మాట్లాడుతూ హిందువులంతా హిందూ ఐక్యతకు పాటుపడాలన్నారు. ప్రధాన వక్త బుధారపు శ్రీహరి లెక్చరర్ తరతరాల నుంచి వచ్చే పండుగలు సాంప్రదాయాలు మన ధర్మాన్ని రక్షించుకోవాలని మన ఐక్యతకు వ్యక్తి నిర్మాణానికి సంఘ శాఖకు ప్రతి ఒక్కరు రావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లక్ష శాఖలతోపాటు హెచ్ఎస్ పేరున ప్రపంచవ్యాప్తంగా నడుస్తుందన్నారు. సంఘం ప్రారంభం అయినప్పటి నుండి ఈ సంఘ శతాబ్దిలో పంచ పరివర్తన కుటుంబాలకు లకు ప్రాధాన్యం సామాజిక సమరసత స్వదేశీ పౌర హక్కులు పర్యావరణం స్వయంగా స్వయం సేవకులు అమలు చేసుకొని సమాజానికి విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య శిక్షక్ అనిల్, ప్రార్థన ప్రముఖ సైనిత్ శాఖ కార్యవాహ స్వామి రెడ్డి, రాజేష్, రవి, రవీందర్, అంజయ్య, ప్రశాంత్, దూలూరి నర్సింలు, దుంపల రాజనర్సయ్య, బద్దం తిరుపతిరెడ్డి, నరసయ్య, అజయ్, పైడిమడుగు ఉపమండల ప్రముఖ బాజీజి నాగభూషణం, స్వయం సేవకులు పాల్గొన్నారు

## ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన గల్ఫ్ కుటుంబం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన బొల్లెజి కిషన్ ఇటీవల ఓమాన్ దేశంలో మృతి చెందాడు. ప్రస్తుతం మృతుని కుటుంబం కోరుట్ల పట్టణంలో స్థిరపడగా, రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఓమాన్ లోని కంపెనీ యాజమాన్యం నుండి ఎనిమిది నెలల జీతం బకాయిలు, పన్నెండు సంవత్సరాల ఉద్యోగం అనంతరం ప్రయోజనాలు (ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్) ఇప్పించాలని మృతుని భార్య శంకరమ్మ, కుమారుడు రాజ్ కుమార్ లు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట హైదరాబాద్ లోని ప్రవాసీ ప్రజావాణిలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు గల్ఫ్ మృతుడి కుటుంబానికి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖతార్ ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ కమ్యూనిటీ బెనెవలెంట్ ఫోరం (ఐసిబిఎఫ్) ప్రతినిధి ఖాజా నిజాముద్దీన్, డా. అజయ్ (టాంకాం), భార్గవి, జాకి, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులకు రాఖీలు కట్టిన కేరళ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని కేరళ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, కమిషనర్ రవీందర్, సిఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవిలకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారి చైర్మన్ ఎం.ఎ. హది, ప్రిన్సిపల్ సెలీనా బారి విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ ఏ.రాములు

మేడిపల్లి, ప్రభాతవార్త :

మేడిపల్లి పోలీస్ స్టేషన్ను మెట్ పల్లి డీఎస్ రాములు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ భవనం ను, స్టేషన్



రికార్డు లను పరిశీలించి సిబ్బంది కి దిశా నిర్దేశం చేస్తూ నేరాల నియంత్రణలో చురుకుగా పనిచేయాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి పోలీస్ డిపార్ట్మెంట్ విలువలను పెంపొందించాలన్నారు. రాబోవు గణేష్ నవరాత్రులల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో సమర్థవంతమైన విధులు నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ డిపార్ట్మెంట్ కు మరింత మంచి పేరు తేవాలని, బ్లూకోల్ట్ !! పెట్రో కారు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కోరుట్ల బి. సురేష్ బాబు, మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి, కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని సంగెం, ఏకిన్పూర్ గ్రామాల మధ్యలోవాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని, ఇకముందు ఇలాంటి వి జరగకుండా చూడాలన్నారు. ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు.




## కంపోస్టు ఎరువుల పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని కల్లూరు గ్రామపంచాయతీలో కంపోస్టు ఎరువు తయారీచేసి శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలో కంపోస్ట్ ఎరువు తయారీ కార్యక్రమం గత కొంతకాలంగా జరుగుతుండగా, ఇటీవల బదిలీలో భాగంగా గ్రామ కార్యదర్శి సరిత గ్రామానికీ రాగా కంపోస్ట్ ఎరువును తయారుచేసి కావలసిన వారికి నామమాత్రపు రుసుముతో కిలోల చొప్పున పంపిణీ చేశారు. తన వృత్తికి సరైన న్యాయం చేయాలని, గ్రామంలో ఉన్న పురవీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా నిర్వహిస్తూ గ్రామంలోని మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, మరి పెల్లి మధు, కారోబార్, గ్రామస్తులు పాల్గొన్నారు



# కోరుట్ల వార్త



## కథలాపూర్ ఎంపీఓకు కోరుట్ల ఎంపీఓగా అదనపు బాధ్యతలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలం నూతన ఎంపీఓగా కథలాపూర్ ఎంపీఓ రాజశేఖర్ కు అదనపు బాధ్యతలు స్వీకరించారు. జోగన్ పెల్లి గ్రామానికి పర్యటనకు రాగా కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హకీమ్, కారోబార్ అంజయ్య సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి పలు విషయాలు తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులు సరిగా చేయాలని సిబ్బందికి సూచించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు.

## స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈరోజు మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో కల్లూరు రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాదారులకు వెళ్లి దుకాణాదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డిఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ కి కూడా స్వచ్ఛ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల లో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని, ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానాలు విధించబడతాయన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** శ్రావణ శుక్రవారం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామేశ్వరాలయంలో, శ్రీ దుర్గా దేవాలయంలో ఆయా ఆలయాల పురోహితులు పాలెపు రాజేశ్వర శర్మ,పాలెపు రాము శర్మ ,వినయ్ శర్మ ,శుక్లా జీ లు మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రత వ్రతాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో



ఆలయం ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, కోశాధికారి ఎక్కల్ దేవి గోపాల్, సలహాదారులు అమర్ నాథ్, గుడిసె శ్రీనివాస్, ఏంబేరి ఆకాష్, వినయ్, చిలుక సుహాస్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారానికి కృషి**

**రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు,మీ సేవా దరఖా స్తులు, పెండింగ్ భూసేకరణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో సింగరేణి ,ఎన్టిపిసి, జాతీయ రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు.మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని,తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో పేదలు, ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేసుకోవాలని, భవిష్యత్తులో అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టా జారీ చేసే అంశం ప్రభుత్వం ఆలోచిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్‌షైన్ స్కూల్ లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ,ప్రభాతవార్త:**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో ఉన్న సన్‌షైన్ లెర్నింగ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యార్థినిలు రాఖీ కట్టి సోదర భావంతో మెలగాలని కోరారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ రాఖీ పండుగకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు.రాఖీ కేవలం ఒక నూలు కాదు.అది ప్రేమ, భద్రత, గౌరవం,బాధ్యతలకుసంకేతం.ప్రతి సోదరుడుతన చెల్లెలిని రక్షించే బాధ్యతను గుర్తుంచుకోవాలి. అలాగే ప్రతి చెల్లెలు తన అన్నకు ప్రేమను,విశ్వాసాన్ని కలిగించే బంధాన్ని నిలుపుకోవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం నిహారిక, నరేష్, మమత, అంజుం ,శ్రీ లక్షిత, సుప్రియా, జోష్ణ, జెస్సి, శ్రీజ, సుమలత,లత, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లిలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేష్, పాఠశాల కార్యదర్శి కావేటి రాజగోపాల్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షాబంధన్ కట్టుకోవడం అన్నదమ్ములు అక్కా చెల్లెళ్ళు అనే కాకుండా అందరం మన దేశానికి రక్షగా ఉండడానికి నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష... మనమందరం దేశానికి రక్ష అంటూ మన దేశాన్ని కాపాడడానికి కంకణం కట్టుకుంటూ ముందుకు సాగుదామని అన్నారు. అనంతరం రాఖీలు కట్టుకుంటూ పండగ వేడుకలు జరుపుకున్నారు.

# వశిష్ట ఇంగ్లీష్ మీడియం లో వరలక్ష్మి వ్రతం

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మ్యాడగొని కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా పాఠశాలలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు ఈ వరలక్ష్మి వ్రతాల్లో విద్యార్థుల తల్లులు,మహిళ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని సుందరంగా అలంకరించారు వేద పండితులు సందీప్ గణపతి పూజ,వరలక్ష్మి వ్రతం నిర్వహించారు.విద్యార్థులు శ్రద్ధగా వరలక్ష్మి వ్రతం వీక్షించారు ఈ కార్యక్రమంలో మడక మాజీ సర్పంచ్ మ్యాడగొని కొమురయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కిషన్ గౌడ్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని, వరలక్ష్మి వ్రత విశిష్టతను మహిళామూర్తులకు తెలియజేయాలన్న ఉద్దేశంతో పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు. విద్యార్థులకు ఆధ్యాత్మికను, తెలుగు సాంప్రదాయాలు, తెలుగు పండుగలు విశిష్టతను తెలియజేసేందుకు వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శరీర దానానికి అంగీకారం తెలిపిన కనకరెడ్డి మల్లేష్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్ర నివాసి అయినా కనికిరెడ్డి మల్లేష్ (47)శరీర దానానికి అంగీకారం తెలుపుతూ సంతకం చేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ భీష్మాచారి శుక్రవారం వరలక్ష్మిని పురస్కరించుకుని కనికిరెడ్డి మల్లేష్ తన మరణానంతరం ఉపయోగపడే దేహం మట్టిలో వృదా పోనీయకూడదని తలచి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిని సంప్రదించారు అప్పుడు దానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయగా,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా అభినందన పత్రం,ఐడి కార్డు అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ముద్దుబిడ్డ కాళోజి నారాయణరావు తాను జీవించినంత కాలం సమాజోద్ధరణకు పాటుపడి, మరణానంతరం తన నేత్రాలు శరీరం దానం చేసి మానవ మనుగడకు తోడ్పడి ఆదర్శంగా నిలిచారని ఆయన స్పూర్తితో మన ఓదెల నివాసి కె.మల్లేష్ శరీర దానానికి ముందుకు రావడం శుభ పరిణామం, స్పూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి.క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,క్యాతం మల్లేశం,మేరుగు సారంగం, తుమ్మ మధుకర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గోలి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో పాఠశాల విద్యార్థినీలు అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా విద్యార్థులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారని, అన్నకు గాని, తమ్మునికి గాని ప్రేమ సూచికంగా సోదరి రాఖీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషమని, రాఖీ అనగా రక్షాబంధన్ ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగని, చెల్లి తన అన్నయ్యను మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని పండగ విశిష్టతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌లో ఆకస్మిక తనిఖీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు.అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం గర్భిణీలు, రోడ్డు యాక్సిడెంట్లు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్సును మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి, సిబ్బంది ఈఎంటి షానగంటి నరేష్, దేవేందర్,రామినేని రవి,సటుకూరి రాజకుమార్,పూరెల్ల అఖిల్ తదితరులు న్నారు.

# గాయత్రిలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తుగా రక్షాబంధన్‌తోపాటు వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉపాధ్యాయినీలు ఉపాధ్యాయులకు, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌కి, ప్రిన్సిపాల్ రవీందర్‌కు సోదరా భావంతో రాఖీని కట్టి నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష... మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదం చేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఉపాధ్యాయినీలు పసుపు, కుంకుమ వాయనాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు శారద, ఆమని, రవళి, శ్రీవిద్య, సరస్వతి, లీన, విద్యార్థినీ, విద్యార్థులున్నారు.

# నేడు సామూహిక జంజీరాల కార్యక్రమం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

నూలు పౌర్ణమి సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీ లోని హనుమాన్ నగర్‌లోని హనుమాన్ టెంపుల్‌లో నేడు ఉదయం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహికంగా జంజీరాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు.డ్యూటీ ఉన్న వాళ్ళు ఉదయం 5 నుండి వేసుకోవచ్చని తెలిపారు.కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఇసుక రీచ్ రద్దుకై ఆర్డీవో,తహసీల్దార్‌లకు వినతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఆత్మకూర్ గ్రామ శివారులో పెద్ద వాగులో మంజూరు చేసిన ఇసుక రీచ్ ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గ్రామస్థులతా మెటుపల్లి ఆర్డీవో కార్యాలయానికి శుక్రవారం కదిలి వచ్చి,ఇసుక రీచ్ రద్దుకై ఆర్డీవో శ్రీనివాస్,తహసీల్దార్ నీత లకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పురె రమేష్ మాట్లాడుతూ..మా గ్రామానికి ఒకే ఒక ఆధారమైన మంచి నీటి బావి ఆత్మకూర్ పెద్ద వాగు మధ్యలో కలదని,ఇట్టి బావి ద్వారా ప్రతి రోజు గ్రామానికి మొత్తం నీటి సరఫరా అవుతుందని,వాగులో ఇసుక తరలిస్తే భూగర్భజలాలు అడుగంటి పోయి ప్రజలకు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం తప్పదని అన్నారు.అలాగే పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ..మా గ్రామ పెద్ద వాగు పై భాగంలో రాళ్ల వాగు ప్రాజెక్ట్ కలదని,ఇట్టి రాళ్లవాగు ప్రాజెక్ట్ లోకి వర్షము నీరు ఎక్కువ వచ్చినప్పుడు రాళ్ల వాగు పొంగి పొర్లి వచ్చిన నీరు మాత్రమే ఇట్టి వాగులో నీటి శాతము పెరుగునని, దురదృష్టవశాత్తు ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో పెద్ద వాగులోకి నీరు రాకపోవడంతో వాగులో భూగర్భ జలాల శాతం తగ్గి,చుక్క నీరు ప్రవహించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.వేసవి కాలం రాకముందే గ్రామ రైతులకు, ప్రజలకు,పశువులకు ఇప్పుడే నీటి సమస్యలు ఏర్పడుతున్నాయని, గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి సాగు మొత్తం ఇట్టి వాగు ద్వారా వచ్చే నీటి ద్వారానే పంటలు పండిస్తున్నామని,ఇతర నీటి వనరలు మాగ్రామానికి లేవన్నారు.నీటి ఇబ్బందులతో అవస్థలు పడుతున్న మాకు,మగ్రామ పెద్ద వాగును ఇసుక రీచ్ గా ప్రభుత్వం ప్రకటించడం సరికాదని పేర్కొన్నారు.అలాగే ఇటీవల ఇతర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల



నిర్మాణం కొరకు,సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణము కొరకు పెద్ద ఎత్తును టిప్పర్లు వస్తూ ఇసుకను రావాణా చేస్తున్నారని, వాగులో ఇసుక తీయడం వలన తీవ్రంగా నీటి శాతం తగ్గి గ్రామానికి ఒకే ఒక ఆధారమైన పెద్ద బావి లో నీటి ఎద్దడి ఎర్పడి గ్రామ ప్రజలమైన మాకు తాగు నీరుతో పాటు సాగు నీరు తగ్గి,ఆర్థికంగా నష్టపోతున్న మయందు ప్రభుత్వం దయ తలచి ఇసుక రీచ్ రద్దు చేయాలని,ఈవిషయాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని రైతులు, గ్రామస్తులు వేడుకొన్నారు.గ్రామస్తుల నుండి ఇసుక రీచ్ రద్దు వినతిపత్రం తీసుకున్న అనంతరం..ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామస్థులు,రైతుల ఇబ్బందుల గూర్చి కలెక్టర్ కు తెలియచేస్తామని తెలిపారు.కాగా ఆత్మకూర్ గ్రామస్తులు ఇసుక రీచ్ రద్దుకై పెద్ద ఎత్తున మెటుపల్లి కి తరలి రావడంతో..మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో,ఎస్.ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామస్తులు,రైతులు, వివిధ పార్టీల నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



పవిత్ర శ్రావణ మాసంలో పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారం ని వరలక్షి ్మ శుక్రవారం అని అంటారు ఇట్టి వరలక్షి ్మ శుక్రవారం మహా దినాన్ని పునస్కరించుకుని స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో మహిళల చే సామూహిక కుంకుమ పూజ మరియు సామూహిక మంగళహారతులు కార్యక్రమం నిర్వహించారు అనంతరం అయన మాట్లాడుతూ ప్రజలు అందరు సుక సంతోషాలతో వుండాలని ఇట్టి కార్యక్రమం నిర్వహించామని అన్నారు ఇట్టి కార్యక్రమం లో 200 మంది మహిళలు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ల్నిబద్రి పాల్గొని మహిళలకు వాసవి అమ్మవారి విగ్రహాలను ఉచితంగా అంద చేసారు. ఈ కార్యక్రమంలో మైలారపు లక్ష్మి సంతోషిని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్మీ రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ సాంస్కృతిక అధ్యక్షులు చింత రవికుమార్ లవ కుమార్ వాసవి దేవాలయం కార్యదర్శి చిట్టి మిల్లి శ్రీనివాస్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత ఎలగందుల సామిలి మహాజన్ శిరీబండారి రాధిక అక్కినపల్లి శ్రావణిజొన్న శ్రీనివాస్ బండారి గోపి పాల్గొన్నారు

# మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు

**మెట్‌పల్లి సిఐ అనిల్ కుమార్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి సర్కిల్ పరిధిలో మైనర్ లకు వాహనాలు ఇస్తే,వాహనాలు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ అన్నారు.పట్టణంలో కొత్త బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ మధ్యలో శుక్రవారం ఓ మైనర్ బాలుడు ద్విచక్ర వాహనంపై సైలెన్సర్ లేకుండా అధిక శబ్దంతో వెళుతుండగా..మైనర్ బాలుదీని,ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ తెలిపారు.కాగా ద్విచక్ర వాహనంను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.పట్టణ ప్రాంతంలో మైనర్ లకు వెహికల్ ఇచ్చిన తల్లిదండ్రులలంలమీద,లేదా వెహికల్ యజమానులమీద చట్టపరమైన చర్యలు తీసుకోబడునని,ఇంకా పట్టణ ప్రాంతంలో ఉన్న సైలెన్సర్ లేని వాహనాలు కనిపించిన పోలీసులకు సమాచారం ఇచ్చినచో వారిపైన చర్యలు తీసుకోబడునని సిఐ హెచ్చరించారు.

# ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మెట్పల్లిలో శుక్రవారం అ.భా.వి.ప. విభాగము రక్షాబంధన్ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఏబీవీపీ మెట్పల్లి కార్యదర్శి మంగళంపల్లి మారుతి విద్యార్థులతో సమావేశ ఏర్పరచి మాట్లాడుతూ రక్షా బంధన్ పండుగ విద్యా ర్థినీ విద్యార్థుల పట్ల సోదర భావాన్ని, స్నేహ మును, అను బంధాన్ని ఏర్పరు స్తుందన్నారు. అంతే కాకుండా రక్షా బంధన్ పండుగ బాధ్య తను, గౌరవమును మరియు కృతజ్ఞత వంటి విలువలను నేర్పుతోందన్నారు. అనంతరం కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య ఒకరికొకరు రక్ష కట్టించుకొని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష" అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మెట్పల్లి కార్యదర్శి మంగళంపల్లి మారుతి, ఇబ్రహీంపట్నం మండల కన్వీనర్ జక్కం రామ్ చరణ్, కన్వీనర్ బండి అరుణ్ కుమార్, విద్యార్థి నాయకులు ఆడెపు సంజయ్, జక్కం శివ, పాను గంటి రవితేజ, ముద్దుల భాను కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# మెట్‌పల్లి వార్త



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతాకి కన్యలచే పూజలు

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం వరలక్షి ్మ వ్రతం సందర్భంగా అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో ఆర్యవైశ్యులలో పెండ్లి గాని పిల్లలకు ప్రత్యేక పూజా కార్యక్రమం వేద పండితులు భాస్కర శర్మ విధమోళి శర్మ బాలకృష్ణ శర్మ లచే ప్రత్యేక పూజా మరియు ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు అధ్యక్షులు మైలారపు రాంబాబు మాట్లాడుతూ వాసవి మాతా కన్య కావున పెళ్లికాని కన్యలు చే పూజలు నిర్వహించామని అన్నారు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి రిజర్వేషన్లపై ఎటూ తేల్చుకోలేక ఢిల్లీలో డ్రామా

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి**

ముత్తారం, ప్రభాతవార్త.

సిఎం రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు, బిసి నినాదం మీద గెలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ బిసిలను మోసం చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్‌లో బిసిలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసి ఓట్లు దండుకొని ప్రభుత్వం ఏర్పాటు చేశారని, ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న కూడా బిసి రిజర్వేషన్ మీద ఎటూ తేల్చుకోలేకపోతున్నారని, చివరికి ఢిల్లీలో ఒక డ్రామా మొదలు పెట్టారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ డ్రామాతో కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ 42శాతం ఇవ్వనంటుందని, రాహుల్ గాంధీ ప్రధాని అయిన తరువాత బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దొంగ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎందుకు చెప్పలేదని, బిసి రిజర్వేషన కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న విషయం మీకు గుర్తుకు లేదా అని ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబుకు మంథని నియోజక వర్గ బిసిల మీద ప్రేమ ఉంటే 40 సంవత్సరాలుగా సుదీర్ఘ రాజకీయ పదవులు అనుభవించి బిసిలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా ఎదగనివ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత బిసిలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలపై మంథని నియోజక వర్గంలో చర్చ పెట్టి ఓట్ల కోసమే మోసపూరిత వాగ్ధానాలు చేసిన నాయకులను ఈ ప్రాంతం నుంచి రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి మంథనిలో బిసి నినాదం తెరపైకి తెచ్చి ఐక్యత చాటి బిసిలకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ సమావేశంలో సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపిలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూరాకుల ఓదెలు, నాయకులు పప్పు చంద్రమౌళి, కూరాకుల ఓదెలు తదితరులున్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక దోపిడీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక దోపిడీ జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.ప్రభుత్వం మంచి ఉద్దేశముతో పేదలు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసిన విషయం తెలిసిందే. మొత్తం మండలానికి 800 పై చిలుకు ఇండ్లు మంజూరి కాగా,కొన్ని ప్రారంభ దశలో ఉండగా,మరికొంత మంది లబ్ధిదారులు బెస్మెంట్ వరకు పూర్తి చేసుకొని మొదటి బిల్లు కూడా పొందారు.పేదల ఇండ్ల కళ నెరవేరడానికీ దాదాపు 5 లక్షల రూపాయలతో వ్యయమతో నిర్మించవచ్చని ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమం తీసుకుంది.కాని గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు తడిసి మోపెడు అవుతుందని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వ రుసుము లేకుండా ట్రాక్టర్ యజమానులు ఇసుకను తక్కువ రేటుకు అందించాలనే నిబంధన ఉన్న అందినకాడికి దోచుకుంటున్నారు.మానేరు చెంత ఉన్న గ్రామాల ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా మరి ఇసుక ధర స్మగ్లర్లు అమాంతం పెంచారు.నాలుగు నుండి ఐదు కిలో మీటర్ల దూరం ఉన్న గ్రామాల లబ్ధిదారుల వద్ద ఇసుకా సురులు 2వేల 500 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.ఇదేమని అడిగితే అధికారులకు అమ్యామ్యాలు ఇవ్వాలని నేరుగా ఇసుక స్మగ్లర్లు చెప్పడం విశేషం.ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక పేరుతో రెవెన్యూ కార్యాలయములో టోకెన్ తీసుకొని స్మగ్లర్లు ఇసుకను సరి హద్దులు దాటిస్తున్నా అధికారులు



మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా కార్యాలయం నుండి రోజులో ఒక టోకెన్ తీసుకొని సమయం దాటినా ఇసుక ట్రాక్టర్లు యదేచ్ఛగా నడుస్తున్న పట్టించుకునే నాదుడు కరువయ్యాడు.మండల సరి హద్దు గ్రామాల ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక బంగారంగా తయారైంది.ఒక్కో ట్రిప్ ఇసుక 3 నుండి 4 వేల వరకు ధర పలుకుతుంది.దీన్ని బట్టి ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడానికి పట్టే ఇసుకకు దూర గ్రామాల వారికి దాదాపు 50 వేల రూపాయలు దాటుతుందని లబ్ధిదారులు అంచనా వేస్తున్నారు.అంతే కాకుండా రిజిస్ట్రేషన్ నంబర్ లేని ట్రాక్టర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లతో కూడా ఇసుక రవాణా చేస్తున్న పట్టించుకునే నాథుడు కరువు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుక స్మగ్లర్ల దోపిడీని ఆపాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

# అత్యవసర వినియోగానికి ఎరువుల గోదాం ఏర్పాటు

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 08, ప్రభాతవాార్తజిల్లాలో

అత్యవసర సమయంలో వినియోగించేందుకు ఎరువుల గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయగా, శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఎప్పుడైనా.. ఎక్కడైనా అత్యవసర పరిస్థితిలో ఎరువులు కొరత ఏర్పడినప్పుడు అందజేసేందుకు ముందస్తుగా ఎరువుల గోదాం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 100 మెట్రిక్ టన్నుల ఎరువులు బఫర్ లో అందుబాటులో పెడతామని తెలిపారు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మాట్లాడారు. జిల్లాకు అవసరమైన ఎరువులు గతంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి మాత్రమే జిల్లాకు తెప్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ఎరువులు కావాల్సి వస్తే ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులు అన్ని దూరం చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్



కుమార్ ఝా ప్రత్యేక చొరవతో అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయించారని వెల్లడించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.




## ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ముందస్తు రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ పురస్కరించుకొని ప్రిన్సిపాల్ వసంత పాఠశాలలోని విద్యార్థినిలుకు రక్షాబంధన్ చేసి స్వీట్లు అందజేశారు. విద్యార్థినిలుకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తో పాటు పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలలో రక్షాబంధన్ వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని గొల్లపల్లె, వల్లంపట్ల తదితర గ్రామాల అంగన్ వాడి కేంద్రాల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు జరిగాయి.పిల్లలకు ఒకరినొకరు రాఖీ కట్టుకున్నారు. చిన్నారుల్లో సోదర భావం,ఆధ్యాత్మిక చింతన మరియు క్రమశిక్షణ పెంపోదించడం రక్షా బంధన్ అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఅంగన్ వాడి ఉపాధ్యాయులు దొడ్ల రేఖ,చిత్రరేఖ,వాణి,సుగుణ, ఆయాలు,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

వాట్సాప్ గ్రూప్ లో అసభ్యకర, అభ్యంతరకర మెసేజ్ లు పెట్టిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ శుక్రవారం తెలిపారు.మండలములోని ముస్కానిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సామనపెల్లి శంకర్ ను మన ఊరు మన మండలం అను వాట్సాప్ గ్రూపులో వ్యక్తి గతంగా ఉద్దేశించి మెసేజ్ చేసిన ఇల్లంతకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ సాదుల్, నర్సక్కపేట గ్రామానికి చెందిన కొత్త రాజు అనే వ్యక్తి స్థానిక శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మీద అసభ్యకరంగా మార్ఫింగ్ వీడియోలు మరియు ఫోటోలు పోస్ట్ చేసినందుకు గాను ఇద్దరిపై కేసు నమోదు చేశా మన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిని కానీ పార్టీని కానీ కులాన్ని కానీ ప్రాంతాన్ని బట్టి కానీ అవమానించే విధంగా అసభ్య రీతిలో వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేసినట్లయితే వారి మీద ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

## సిపిఎం పార్టీ దీక్షను భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నాం

మోత్కూర్ ఆగస్టు 8 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేస్తున్న నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆయన మోత్కూర్ లో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఏసిపి రాహుల్ రెడ్డి కి జిల్లా కార్యదర్శి జహంగీరు లిఖితపూర్వకంగా తెలిపి నిరసన దీక్ష చేపడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి జాంగిరు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ,హక్కు అందరికీ ఉంటుందని కానీ అత్యోత్సవం ప్రదర్శించి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని అని వ్యతిరేకించారు.

## బీసీల సత్తా ఏమిటో చూపిస్తాం

భువనగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

ఎన్నికలు ఇచ్చినా హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్య ఉద్యోగాలల్లో రిజర్వేషన్ల ను కల్పించకుంటే బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం అయిన యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీ చేతిలోనే సబ్ ప్లాన్ ఉంది అయినా బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ ఏమైందని ఆయన ప్రశ్నించారు .నీ మేనిఫెస్టో నే పెద్ద డ్రామా, డిక్లరేషన్ ఇంకా పెద్ద డ్రామా ,అన్నింటికి మించి కాంగ్రెస్ లో ఉంటానని నమ్మించేదే అతిపెద్ద డ్రామనని ఆయన ఎద్దేవ చేశారు. రేవంత్ సర్కార్ పంపిన ఆర్డినెన్స్ కాపీలో చేర్చింది కేవలం రాజకీయ రిజర్వేషన్లు అంశం మాత్రమేనని ,విద్యా ,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ లు కల్పించే అంశం అందులో లేనేలేదని ఆయన విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్, కులగణాలు పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పండుతుందని బిక్షమయ్యగౌడ్ ఆరోపించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించినబీసీ రిజర్వేషన్ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లు రాకపోవడంతో బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఎంత ఉందోఅర్థమవుతుందన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే సొంత నాయకులే రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారన్నారు.కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం ఇస్తానన్నావు, ముందు ఆ మాట నిలబెట్టుకోవాలన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే క్యాబినెట్ లో మంత్రి పదవులు, నామినేటెడ్ పదవుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 14 న కరీంనగర్ లో పార్టీలకతీతంగా బీసీ గర్జన బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి బీసీ బిడ్డ భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్బూరి రవీందర్ గౌడ్ ,కర్ర వెంకటయ్య ,వస్పరి శంకరయ్య ,జనగామ పాండు ,లక్షి ్మ నారాయణ, రమేష్, నీలం ఓం ప్రకాష్ ,రేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకున్న మహిళలు

రామన్నపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త

శ్రావణ మాసంలోని మొదటి శుక్రవారం పురస్కరించుకొని శుక్రవారం మహిళలు వరలక్షి ్మ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వరలక్షి ్మ అమ్మవారిని సాం ప్రదాయ బద్ధంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మవారికి ఇష్టమైన ఐదు రకాల నైవేద్యాలను సమరి ్పంచి మహిళా భక్తులకు ఒకరికి ఒకరు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, తమలపాకులు, గాజులతో కూడిన వాయినాలను అందజేసుకున్నారు. వరలక్షి ్మ వ్రత వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఇంటిలో మహిళలు వరలక్షీ ్మ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ా పాల్గొన్నారు.

## ఘనంగా డా" ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్ ఆగస్టు 8 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, డా ఖిర్యాకల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అభిమానుల మధ్య, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కేశపట్నం రమేష్, సుబురు బీరు మల్లయ్య,సందెల సుధాకర్ బాబు. కూతుడి సురేష్,బాల మల్లేష్, ప్రవీణ్, జిన నరసింహ, పల్లెపాటి కొండల్,కృష్ణ, సుభాష్, లింగస్వామి, సురేష్, మహేష్, నాగరాజ్, శరత్, పద్మయ్య, చందు,బొట్టు మల్లేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ నాయక్, మహేష్ నాయక్, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-పట్టణంలో పరిశుభ్రత పాటించాలి
-నిబంధన ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టాలి
-వార్డ్ అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి
-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:



అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారంజగిత్యాల పట్టణ పురపాలక సంఘం అధికారులతో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి ఎస్ లత సమీక్ష సమావేశం నిర్వహించారుసమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలు.అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు పట్టణంలో నూతనంగా మంజురైన రోడ్ల విషయంలో త్వరిత గతిన పనుల పూర్తి కి కృషి చేయాలి.పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రెవెన్యూ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచేయాలి..నూతన నిర్మాణాల విషయం లో లేవుట్,చట్ట బద్ద అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని,వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని,సమస్య ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.బీట్ బజార్ లో 4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్స వం,పెండింగ్ పనుల పూర్తి కి చొరవ తీసుకోవాలని,అతి త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న,వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి.అవసరమైతే ఉన్నత అధికారుల అనుమతి తీసుకొని వార్డులో ఇతర ప్రదేశాలలో మార్పు చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డి ఈ ఆనంద్, మెప్మ ఎ ఓ శ్రీనివాస్, ఏ ఈ లు శరన్,అనిల్,రెవెన్యూ,ఇంజనీర్ అధికారులు,శానిటరీ విభాగం,టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

# విద్యుత్ అంతరాయం రాకుండా నూతన ఫీడర్ ఏర్పాటు ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో గ్రామాలలో గత వారం రోజులుగా నిరంతర విద్యుత్ కోతతో ప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారని వార్తాపత్రిక ద్వారా ప్రచురితమైన కథనం "గడియ గడియ కి విద్యుత్ కోత మరోవైపు విపరీతమైన ఉక్కపోత" కథనానికి స్పందించి మరమ్మత్తులు పూర్తిచేసి నూతన ఫీడర్ను ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం మండలంలోని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవడం కోసం ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించి మరమత్తు కార్యక్రమాలు చేపట్టారని ఇకపై ఇలాంటి విద్యుత్ కోత లేకుండా ఉండటానికి కోల్వాయి సబ్ స్టేషన్




నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఫీడర్ బ్రేకర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగూర్ మరియు కందనకుంట ఒకే ఫీడర్ మీద ఉందని దీనివల్ల కొంత అంతరాయం సమస్య ఏర్పడిందని తెలిపారు నూతన ఫీడర్ బ్రేకర్ ఏర్పాటుతో తుంగూరు మరియు కందన కుంట గ్రామాల్లో విద్యుత్ అంతరాయం తగ్గుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డి.ఈ గంగారం , ఏడీఈ హరీష్ , ఏడిఈ సింధూర శర్మ, ఏడిఈ ఈ.ఎల్.పి రాజు ఏఈ శ్రీనివాస్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామాలలో విద్యుత్ కోత గురించి వార్తాపత్రిక ద్వారా కథనాన్ని ప్రచారం చేసి తొందరగా మరమ్మత్తులు పూర్తి అయ్యేలా కృషిచేసి సమస్య పరిష్కారానికి కృషిచేసిన పత్రిక యాజమాన్యానికి తుంగూరు, కందెన గుంట గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే స్వంత ఇంటి కల నెరవేరుతుంది

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే స్వంత ఇంటి కల నెరవేరుతుంది అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండలం లో ని అర్పపల్లి గ్రామంలో మాజీ మంత్రి లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే పల్లెలలో స్వంత ఇంటి కల నెరవేరుతుందన్నారు గత ప్రభుత్వం 10 సంవత్స రాలలో ఒక్క ఇళ్ల నిర్మించలేదన్నారుకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేబడుతుంది అని అన్నారుఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు రుణ సదుపాయం ప్రభుత్వం అందిస్తుందన్నారులబ్దిదారులు అందరు ఈ




అవకాశాన్ని వినియోగించుకోవలని తొందరగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టలాని తెలిపారు. ఆయన తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి ్మ దేవాలయంలో శ్రావణమాస ఉత్స వాల్లో భాగంగా మూడవ శుక్రవారం అమ్మవారలకు తామర పుష్పాలతో అలంకరణ జరిగింది. సాముహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, మహాహారతి అనంతరం మా తలచే సాముహిక కుంకుమ పూజలు ఘనంగా జరిగాయని, ఈ కార్యక్రమంలో కుంకుమ పూజలో పాల్గొన్న డ్రాలో గెలిచిన భక్తులకు ఇద్దరికీ అమ్మవారి పట్టు చీరలు బహుకరించారు. శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం కావడం వల్ల మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## కొల్వాయి అక్షర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో

# ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కోల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను మండల ఆర్ఎస్ఎస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి మరియు ఆర్ఎస్ఎస్ శాఖ మధు కుమార్ ఆచార్యులు, రవితేజ విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ వేడుక ప్రాముఖ్యతను వివరించారు. రక్షాబంధన్ అనేది కేవలం సోదర సోదరీమణులే కాకుండా ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఈ వేడుకను జరుపుకోవడం ద్వారా విద్యార్థిని విద్యార్థులలో సోదర భావం పెంపొందుతుందని , నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మన ఇద్దరం దేశానికి రక్ష అంటూ ప్రతి ఒక్కరూ రక్షా కట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి జాతీయత, స్వదేశీ భావన, ఆధ్యాత్మిక చింతన మరియు క్రమశిక్షణ పెంపొందించడం దేశభక్తిని నింపడం ప్రతి విద్యార్థి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర పాఠశాల యాజమాన్యం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్సీ చొప్పదండి ఎమ్మెల్యే

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్యాక్స్



చైర్మన్ మేనేని రాజనర్సింగరావు తల్లి మేనేని ప్రేమలత బుధవారం రోజున రాత్రి దారుణ హత్యకు గురికాగా వారి కుటుంబాన్ని శుక్రవారం రోజున పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మైత్రి ఛానల్ అధినేత కొత్త జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాజుల శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్, మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి మరణానికి గల కారణాలు తెలుసుకొని ఫోటోకు పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఏఎంసి కార్యదర్శిని కలిసిన వ్యాపారులు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శిగా బాధ్యతలు



స్వీకరించిన బి.శ్రీనివాస్ రావును శుక్రవారం జగిత్యాల మ్యాంగో ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అమీన్ ఆధ్వర్యంలో వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా మార్కెట్లోని పలు సమస్యలను వ్యాపారులు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మ్యాంగో ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా రూ.1.92 కోట్ల అందజేత

**చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**మానకొండర్,ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి సహాయ నిది పేద ప్రజలకు వరం లాంటిదని , మానకొండూర్ నియోజకవర్గ పరిధి గ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 17, 18వ విడతల్లో రూ. 1కోటి 92 లక్షల 73 వేల 700 రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూరు మండలానికి 208 మందికి లబ్ధిదారులకు రూ.55 లక్షల 99 వేలు, శంకరపట్నం మండలానికి చెందిన రూ .109 మందికి 28,80,500 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి చెందిన 148 మందికి రూ .42,17,000 రూపాయలు,గన్నేరువరం మండలానికి చెందిన 70 మందికి రూ .18,73,000 రూపాయలు, బెజ్జంకి మండలా నికి చెందిన 50 మందికి రూ.13,52,000 రూపాయలు, ఇల్లంత కుంట మండలానికి చెందిన 125 మందికి రూ.33,52,000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. మానకొండూర్ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు 6,837 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు. వీటిలో ఇప్పటి వరకు 75 శాతం మేరకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరైనట్టు వివరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి నుంచి సాయం అందించే ప్రక్రియను వేగవంతం చేశామన్నారు. ఈసమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తాళ్లపల్లి నరేష్, కొండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, గొల్లెన కొమరయ్య, గుడాలమహేందర్, సహదేవ్, నాగిశెట్టి రాజయ్య, సాయిరిదేవయ్య, దూలం వీరస్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థల్లో రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



కరీంనగర్ నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. అందులో భాగంగా ఎకో ఫ్రెండ్లీ రాఖీల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా వివిధ రంగురంగుల దారాలు, పూసలు, ఇతర అలంకరణ సామగ్రిని ఉపయోగించి అందమైన ఆకృతులలో తయారు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో, పాటలతో అలరించారు. విద్యార్థులు పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థినులు విద్యార్థులకు మధ్య సోదర బంధాన్ని బలోపేతం చేసే విధంగా రాఖీ కట్టి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలలో చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, ఐక్యత ముఖ్యమైన విలువలను చాటేది ఈరాఖీపండగ అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పాఠశాల వాతావరణానికి ఆనందం, ఉత్తేజాలు అందించడమే కాకుండా విద్యార్థులలో సాంస్కృతిక, సృజనాత్మక అవగాహన కలుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లూ బెల్స్ లో రాఖీ పండుగ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం ముందస్తుగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నాచెల్లెళ్ల బంధాన్ని, అక్కతమ్ముళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించే ఈ రాఖీ పండుగలో సోదరీమణులు తమ సోదరులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ రాఖీలు కట్టారు. రక్షాబంధన్ చారిత్రక ప్రాధాన్యం, సాంప్రదాయ విలువలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**




నగరంలోని కరీంనగర్‌సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.

## అల్ఫోర్స్ లో ముందస్తు రాఖి వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



రాఖీ పండుగ ద్వారా సోదర భావాన్ని పెంపొందించవచ్చని, సమాజంలో శాంతి వాతావరణాన్ని నెలకొల్పవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వేడుకగా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు రాఖీ పౌర్ణమి, వరలక్ష్మి శుక్రవారం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు.. రాఖీ పండుగకు ఎటువంటి మతం లేదని ఈ పండుగను అన్ని మతాలవారు మతసామరస్యాన్ని చాటే విధంగా ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ పండుగ ద్వారా సోదరీమణులు వారి సోదరులకు పట్ల ప్రేమ ఆప్యాయతను ప్రదర్శించడమే కాకుండా వారి మధ్య ఉన్నటువంటి బంధుత్వాన్ని దృఢంగా చేస్తారని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ పండుగను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించుకుంటారని హిందూ సంప్రదాయంలో ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని వారు గుర్తుచేశారు. వరలక్ష్మి శుక్రవారం మహిళలకు చాలా ప్రత్యేకమైనటువంటి పండుగని ఈ పండగ పూట లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూజ కార్యక్రమాలను చేస్తారని పూజ చేసిన వారికి సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలతో సిద్ధిస్తాయని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆకర్షించాయి. ప్రాంగణంలో విద్యార్థులు రాఖీ పౌర్ణమి వేడుకలను చాలా వేడుకగా సంప్రదాయ రీతిలో జరుపుకున్నారు. అన్నదమ్ములు అక్క చెల్లెలు ఒకరికొకరు ప్రేమ ఆప్యాయతతో వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, ఆర్డీవో మహేశ్వర్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల, వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి న్నాపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది అబ్బాస్ సమీ, బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరులో చిరు వ్యాపారులకు రూ.5 లక్షల జరిమాన

**గ్రామ పంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డి**

**మానకొండూర్.ప్రభాతవార్త:**



డ్రైనేజీ మురుగు నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేసి, మురికి నీరు అస్తవ్యస్తం చేసి పారిశుద్ధం లోపించి ప్రజల అనారోగ్యానికి కారణమైన ఇద్దరు వ్యాపారులకు రూ . 5 లక్షల జరిమానా విధిస్తూ మానకొండూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రేవంత్‌రెడ్డి శుక్రవారం నోటీసులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం మానకొండూరు గ్రామానికి చెందిన కోడిత్యాల సత్యనారాయణ, కోలేటి సత్యనారాయణ అనే ఇద్దరు వ్యాపారులు డ్రైనేజీ గుండా మురుగునీరు వెళ్లకుండా అడ్డుగా గోడపెట్టి, ప్లాస్టిక్ కవర్లు వేయడం వలన మురుగునీరు వెళ్లకుండా స్తంభించడంతో పారిశుధ్య లోపం ఏర్పడి ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారని కొడిత్యాల సత్యనారాయణకు రూ .2 లక్షలు, కోలేటి సత్యనారాయణకు రూ .3 లక్షలు జరిమానా విధిస్తూ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఇద్దరివ్యాపారులకు ఇంతకు ముందు నోటీసులు జారీ చేసిన స్పందించలేదని, వీరి ఇరువురివలన స్తంభించిన పారిశుధ్య లోపాన్ని జెసిబి మిషన్ ద్వారా పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి తొలగించారు. మానకొండూరు మండలంలో గ్రామపంచాయతీ అధికారులు లక్ష లో జరిమానా విధించడం ఇదే మొదటిసారిగా అని గ్రామస్తులు అనుకుంటున్నారు.

# మడిపల్లిలో కమ్యూనిటి కాంటాక్ట్ నిర్వహించిన పోలీసులు

-- కార్డెన్ సర్చ్ లో 60 ద్విచక్ర వాహనాలు, ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పోలీసుల రాకతో మడిపల్లి గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. శుక్రవారం తెల్లవారుజామున మడిపల్లి గ్రామంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఊరిని చుట్టుముట్టడంతో గ్రామ ప్రజలకు ఏమి జరుగుతుందోనని తెలియక భయాందోళనకు గురయ్యారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పోలీసులు ప్రజలతో కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి వెంకటరమణ, ఏసిపి మాధవి కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మడిపల్లి గ్రామంలో అనుమానిత ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు గ్రామస్తులకు సూచించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని, వాటిని ఎక్కడ ఎవరు నమ్మినట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అద్దెకు ఇల్లు ఇవ్వబోయే వారు ముందుగా వ్యక్తుల గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి యువత, గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ అరికట్టేందుకు




రూపొందించిన వాల్ పోస్టర్లను డిసిపి వెంకటరమణ ఏసిబి మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకే కార్డెన్ సర్చ్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి వెంకటరమణ, ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మినారాయణ, హుజురాబాద్ సిఐ కరుణాకర్, కరీంనగర్ సిఐ లు పుల్లయ్య, శ్రీనివాస్, జమ్మికుంట ఎస్ఐ సతీష్, హుజురాబాద్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, శంకరపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, సైదాపూర్ ఎస్ఐ సిహెచ్. తిరుపతి, 89 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కందుగులలో శుక్రవారం సభ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ సిడిపిఓ సుగుణ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబ ప్రయోజన కోసం ఎంతో కష్టపడతారు కానీ వారి ఆరోగ్యం పైన శ్రద్ధ వహించరని అన్నారు. కుటుంబంలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలకు ప్రభుత్వ పరంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మహిళలంతా ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రైవేటు ఆసుపత్రికి వెళితే వేలకు వేలు ఖర్చు అవుతాయని అన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వారిని తప్పకుండా అంగన్ వాడి సెంటర్ కు పంపించి పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 0 నుంచి 18 సంవత్సరాలు లోపు పిల్లలు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటే వారు గ్రామంలోని బాలల పరిరక్షణ కమిటికి తెలియజేసి ఆ సమస్యను గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ద్వారా జిల్లా అధికారులకు చేరే విధంగా చూడాలని అన్నారు. పిల్లలకు అత్యవసర పరిస్థితులలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, హెల్ప్ డెస్క్ 9490881098 నెంబర్లకు కాల్ చేసి వారు తగిన సహాయం పొందాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్స్ ఎం. రమేష్, పంచాయతి కార్యదర్శి మధుకర్, అంగన్ వాడి టీచర్లు రజిత, పద్మ, స్వరూప, ఆశ కార్యకర్తలు స్వరూప, స్వప్న, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

-- కలెక్టర్ కు మంత్రి పొంగులేటి ఆదేశం



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని డబుల్ బెడ్ రూమ్ గృహాల పంపిణీ త్వరలో జరగనుంది. హుజూరాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు చొరవతో ఈ ప్రక్రియ వేగవంతమైంది. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హన్మకొండ సందర్శన సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ కలిశారు. గూడూరు, మర్రిపల్లిగూడెం, కమలాపూర్ లలో నిర్మించిన 450 డబుల్ బెడ్ రూమ్ గృహాలకు సంబంధించిన శానిటేషన్, ఎలక్ట్రికల్ వంటి మౌళిక వసతుల పనులను సత్వరమే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని మంత్రిని కోరారు. మంత్రి వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణుదాసు వంశీధర్ రావు పాల్గొన్నారు.

# 104 ఉద్యోగులకు కంటిన్యూయేషన్ ఉత్తర్వులు ఇవ్వాలని వినతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న 104 ఉద్యోగులకు కొన సాగింపు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ హుజురా బాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు కు 104 ఉద్యోగులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2025 వరకు తాము విధులు కొనసాగించామని, ఏప్రిల్ 2025 నుండి తమను కొనసాగించే ఉత్తర్వులు ఇవ్వలేదని అన్నారు. గత ఐదు నెలలుగా కొనసాగింపు ఉత్తర్వులు లేక జీతాలు అందడం లేదని అన్నారు. జీతాలు లేక తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కొందరికి మాత్రమే కొనసాగింపు ఉత్తర్వులు వచ్చాయని, మిగిలిన వారందరికి వెంటనే కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం పట్టించు కోక పోతే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజీరు, చంద్రశేఖర్, రమేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

-- పాక్స్ చైర్మన్...




**వీణవంక, ప్రభాత వార్త:** మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని పాక్స్ చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీణవంక మండలం ఎలబాక గ్రామంలో గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ పుల్ల సుజాత ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా పాక్స్ చైర్మన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అనంతరం సబ్సిడీ పై నాణ్యమైన కుట్టు మిషన్లు ను అందజేస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. మొదటి బ్యాచ్ రెడ్డిపల్లి, రెండవ బ్యాచ్ నర్సింగాపూర్, మూడవ బ్యాచ్ ప్రారంభించామని కో ఆర్డినేటర్ తెలిపారు. మహిళలకు ఏమైనా సందేహాలుంటే 9100681183, 7842739051 సెల్ ఫోన్ నంబర్ల తో పాటు మండల వాలంటీరు, శిక్షకురాలు ఐరెని ఇందిరా ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఐలోని యాదవ్, జిల్లా హమాలీ సంఘం అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్, స్థానికుడు తప్పెట రమేష్, ముదాము రవి తో మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ తల్లి కీర్తిశేషులు మదిరే రామమ్మ రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్మికులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సేవలు మరువలేనివని, కార్మికుల వల్లే పట్టణం, కాలనీలు సుందరంగా ఉంటాయన్నారు. బార్డర్ లో జవాన్లు దేశం కోసం పోరాటం చేస్తుంటే మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు వారు అనేక కష్టనష్టాలు ఓర్చుకొని పనిచేస్తుంటారని, అలాంటి కార్మికులను గుర్తించుకొని చీరలు పంపిణీ చేస్తున్న మధిర రవీందర్ ను కమిషనర్ అభినందించారు. కార్మికులను ప్రజలు గౌరవించినప్పుడే పట్టణం మరింత సుందరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహస్వామి గుడి ప్రదక్షణ కు కొనసాగుతున్న దారి ఏర్పాట్లు...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ లక్ష్మి నరసింహ స్వామి గుడి చుట్టూ ప్రదక్షణకు గుడి చుట్టూ ప్రదక్షణకు దారి లేక పోవడంతో చుట్టూ ప్రక్కల గ్రామాలతో వివిధ మండలాలు, జిల్లాల నుండి వచ్చే భక్తుల అభ్యర్థన మేరకు ఆలయ పాలకవర్గం కర్ర హరీన్ రెడ్డి, వైస్ చైర్మన్ సంగ సమ్మయ్యతో పాటు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో దారి పనులు వేగంగా జరుగుతున్నట్లు శుక్రవారం 'ప్రభాత వార్త కు వైస్ చైర్మన్ తెలిపారు.

# సింగరేణి సంస్థ వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు 35శాతం వాటా చెల్లించండి

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి,కార్మికుల వాటా 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై శుక్రవారం ధర్నా చేసి, అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గని వద్ద తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు, ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు లాభాలు ప్రకటించక పోవడనికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్య నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.లాభాలు ప్రకటింప చేయడంలో, వాటా ఇప్పించడంలో విఫలమైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల ముందు మొసలి కన్నీరు కారుస్తూ మేము కూడా నిరసన వ్యక్తం చేస్తున్నామని, నల్ల బ్యాడ్జీలు పెడుతున్నామంటే మరి మీరు గెలిచింది ఎందుకో కార్మికులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మీకు చేతకాకుంటే కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలకు దించాలే తప్ప మీరు కూడా నిరసన తెలపడం కార్మికులను మభ్య పెట్టేందుకు, తప్పుదోవ పట్టించేందుకే మీ కార్యక్రమాలు తెలియజేస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చించి లాభాలు ప్రకటించి, 35శాతం వాటా తక్షణమే చెల్లించాలని, లేదంటే పెద్ద ఎత్తున సింగరేణి వ్యాప్తంగా ధర్నాలు చేసి పోరాటం ద్వారా సాధిస్తామని హెచ్చరించారు. అనంతరం ఓర్మెన్ మధు బాబుతో సహా 10 మంది కార్మికులు యూనియన్‌లో చేరగా, వారిని ఆహ్వానిస్తూ అభినందించారు. తదనంతరం ర్యాలీగా వెళ్లి గని మేనేజర్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాల్లో అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, వంగల రామన్న, పి.శ్రీనివాసరావు, అనబోయిన శంకర్, బూర్గుల రాములు, వంగల శివరామిరెడ్డి, జి. దుర్గాప్రసాద్, పిండం సమ్మయ్య, తిప్పారపు రాజు, జంగాపల్లి మల్లేష్, ఇప్పలపల్లి సతీష్ కుమార్, సిహెచ్ లక్ష్మణ్, పోలేటి నరేష్, మెరుగు కుమార్, బొంకూరు సురేష్, కొమురయ్య, కారం సంపత్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త

# జిడికె 11వ గని సందర్శన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిని హైడ్రోలోజిస్ట్ సిహెచ్.వేణు, హైడ్రో జియోలోజిస్ట్ పి.సుజాతలు శుక్రవారం సందర్శించారు.జిడికె 11వ గని పెద్దంపేట షాఫ్ట్ భూగర్భగని యొక్క భూగర్భ జలాలను వారు పరిశీలించారు.మొదట గని ఏజంట్ కార్యాలయంలో గనిలోని వివిధ సీమ్‌ల,గని యొక్క ప్లాన్ వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి ఆంజనేయప్రసాద్,గని ఏజంట్ సి.శ్రీనివాస్, పర్యావరణఅధికారి ఎస్‌కె.వసీం అక్రమ్,ఫిట్ఇంజనీర్ డి.రాకేష్ ఉన్నారు.

# ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద సంఘీభావ నిధి సేకరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉండాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికుల నుండి సంఘీభావ నిధిని శుక్రవారం సేకరించారు. సేకరించిన రూ 2217లను జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులు కలిసి క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాదం విధిస్తున్న ఆంక్షలకు గొంతితుడమే కాకుండా, అక్కడి ప్రజలకు అవసరమైన విద్యుత్తు జనరేటర్స్, మౌలికమైన అవసరాలు తీర్చడానికి రాష్ట్రంలోని కార్మిక వర్గం నుండి సంఘీభావ నిధి సేకరించి పంపించడం జరుగుతుందని తెలిపారు. సంఘీభావనిధి లో భాగస్వామ్యులైన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, డి.వెంకన్న, బి.అజయ్, టి.మల్లయ్య, బి.శ్రీనివాస్, ఏ.చంద్రమోళి, బి.వెంకన్న, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతిలో ముందస్తుగా రాఖీ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




ఎన్టీపీసీలోని విశ్వ భారతి విద్యా సంస్థలైన విశ్వభారతి హైస్కూల్, నవోదయ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ముందస్తుగా రాఖీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. అదేవిధంగా విద్యార్థినీలకు రాఖీలు తయారు చేసే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ఆకట్టుకునే విధంగా రాఖీలను యారు చేశారు. ఈ సందర్భంగా విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అన్ని పండుగలు ఏదో ఒక దేవుని గురించి, దేవత గురించి జరుపుకుంటామని, కానీ అన్ని పండుగలలో కంటే రాఖీ పండుగ అనేది ఒక అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక అని, అన్నాచెల్లెల గొప్పదనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, నోయల్ జోసఫ్, ఆశా లతా, జగన్, మధుకర్, స్వప్న కుమారీ, సునీత, లక్ష్మి కుమారి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**




బిజెపి యైటింక్లయిన్‌కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో జిఎం బి.వెంకటయ్యకు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా రాఖీ కట్టారు. అదేవిధంగా గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందికి, పలు విద్యా సంస్థలలోని విద్యార్థినీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి మీరు మాకు రక్ష... మేము మీకు రక్ష... మనం దేశానికి రక్ష అంటూ నినదించారు. అనంతరం జయశంకర్ నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూకిరి రాజు, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఉరగొండ అపర్ణ, మహిళా మోర్చా నాయకురాలు మీనుగు మనోహర, ఆకుల కుమార్ గౌడ్, లింగం నాయక్, అయిలవేని అనిల్ కుమార్, ఎస్‌కె.పాషా, దూడపాక కుమార్, జంజర్ల శ్రీనివాస్, కండె సాగర్, నాగేందర్, అంకం కుమార్, మండ సాయి ప్రణీత్ తదితరులున్నారు.

# వేతనంతో కూడిన సెలవును ప్రకటించండి

**సి అండ్ ఎండి ని కలిసిన టీబీజీకేఎస్ నాయకులు**

**గోదావరిఖని,ప్రభాతవార్త:**




రాఖీ పండుగ నిర్వహించే ఈనెల 9న సింగరేణి సంస్థలో వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం, డైరెక్టర్ "పా" గౌతమ్ పొత్రులకు శుక్రవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి వినతిపత్రం అందజేశారు. గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజున రావడం వలన కార్మికులు ఆర్థికంగా నష్టపోతారు. అదేవిధంగా కంపెనీ ఉత్పత్తికి కూడా అంతరాయం కలుగుతుంది. కోల్ ఇండియా యజమాన్యం రాఖీ దినోత్సవాన్ని వేతనముతో కూడిన సెలవు దినముగా ప్రకటించినందున సింగరేణిలో కూడా అమలుపరచాలని టీబీజీకేఎస్ కోరుతున్నది. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మనోభావాలను అర్థం చేసుకుని, సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకుని, సింగరేణి వ్యాపితంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూతురు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కూతురు సింధు ప్రసవించింది. పురిటి నొప్పులతో బాధ పడుతున్న సింధును ఆమె కుటుంబ సభ్యులు మాతా శిశు ఆసుపత్రిలో అడ్మిట్ చేయించారు. ఈ క్రమంలో ఆమె ప్రసవించి, పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉండటం, డాక్టర్ల పర్యవేక్షణతో చాలా మంది మహిళలు డెలివరీలు జరుగుతుండటం సంతోషకరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే వేలాది రూపాయలు ఖర్చవుతుందని, అందుకే ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు అందిస్తున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం స్వీట్లు పంచారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌కు పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్, బూతగడ్డ సంపత్, నల్లల సురేష్, మారుపాటి రవి, ఎండి నదీమ్, కీర్తి రాజయ్య, ముక్కెర రాజేశం, నక్క సంతోష్, పన్నెంధర్ భూపతి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణిలో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ నువ్వు నాకు రక్ష... నేను నీకు రక్ష... మనం దేశానికి రక్షంటూ నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం అందించిన ఎన్ఆర్ఐ వెల్ఫేర్ అసోసియేషన్

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బూస అంజయ్య జీవనోపాధికై దుబాయ్ వెళ్లి గత నెలలో గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ముత్యంపేట ఎన్ఆర్ఐ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూపు సభ్యులు నిరుపేద కుటుంబం ఆదుకోవాలని సంకల్పంతో దుబాయ్ లో పలువురు ఎన్నారైలు ఆర్థిక సహాయం అందించేందుకు నిర్ణయించారు, ఈ మేరకు దుబాయ్ లో ఉన్న కడువ సురేష్ తో పాటు పలువురు సభ్యులు 10 వేల రూపాయలను పంపారు, దీంతో శుక్రవారం అట్టి నగదును బాధిత కుటుంబానికి అందజేశారు, కార్యక్రమంలో ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి మల్లేశం ,సభ్యులు బొమ్మకంటి మహేష్, బాలెవంశీ, గుండేటి సంజీవ్ ,బాలే పరమేశ్వర్, పంజాల మధు, పెరుమాండ్ల శ్రీనివాస్, బాల గణేష్ ,జక్కని అఖిల్ పాల్గొన్నారు

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి

సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించి మొక్కను నాటి పెంపు చేయాలని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో హరితహారం లో భాగంగా మొక్కలను నాటి మాట్లాడారు ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి సంరక్షిస్తే ప్రకృతి ని కాపాడుకోవచ్చని అన్నారు పర్యావరణం దెబ్బ తినకుండా ఉండాలంటే పచ్చదనం ఉండాలని నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగితే చెట్లనుండి ఆక్సిజన్ వస్తుందని ఈ ప్రాణవాయువు వలన మనము బతకవచ్చని సూచించారు ప్రతి విద్యార్థి తమ ఇంటి పరిసరాలలో గాని పొలం గట్లపై గాని మొక్కలను తప్పకుండా నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాలల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణం, మండలంలోని పలు పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల పరిది . లోని భూపాల పట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠ శాలలో ఆర్నకొండలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చొప్పదండి లోని గీర్వాణి విద్యాలయంలో ఎక్సెలెంట్ పాఠశాలలో గీత విద్యాలయంలో శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో లిటిల్ ఐలాండ్ ఉన్నత పాఠశాలలో వీణదరి విద్యానికేతన్ ఆకాష్ పబ్లిక్ స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు గుర్రం ఆనంద్ రెడ్డి నాగోతు వినోద్ కుమార్ కునమల దేవానంద్ తమ్మడి కనకరాజు కదారి రవికుమార్ కొండ గంగయ్య లింగారావు ఒడ్నాల స్వప్న మేడి సుంబయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అన్నా చెల్లెళ్ళ, అక్కా తమ్ముళ్ళ అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప ఆధ్వర్యంలో ఘనంగా రాఖి వేడుకలు



నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న అర్నకొండ గ్రామ మహిళా అధ్యక్షురాలు గర్శకుర్తి సునీత ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,మార్కెట్ వైస్ చైర్మన్ మునీగాల రాజేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ మునీగాల చందు గౌడ్,నేరుమట్ల మల్లేశం, కళ్లెం రవీందర్ రెడ్డి, పెరుమండ్ల రవీందర్ గౌడ్, జాతరకొండ ఒద్దయ్య,జక్కుల అనిల్ కుమార్,జక్కుల జనార్ధన్,పేరుకా శ్రీనివాస్,బండారి రాజేష్, మహమ్మద్ రజాక్ , కాజు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి గ్రేన్ మార్కెట్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 2027 సంవత్సరాలకు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి సూర ఆనందం నూతన కార్యవర్గం తోప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు గా కొల్లూరి ఆనందం, ఉపాధ్యక్షులు గా మాదూరి శ్రీనివాస్,యాంసాని సాంబమూర్తి, కార్యదర్శి గా కటకం మల్లికార్జున్ (మహేష్) కోశాధికారి గా నలుమాచు విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి గా సూర రమేష్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అనంతరం కార్యవర్గం ను సభ్యులు అభినందించారు...ఈ కార్యక్రమంలో నలుమాచు కాశీనాథం, తొడుపునూరి లక్ష్మయ్య, పెద్ది లక్ష్మికాంతం, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్,కాసం శ్రీనివాస్,ఆవునూరి సత్యనారాయణ, బొల్లం లక్ష్మి కాంతం,తొడుపునూరి వినాయక రాజు,పెద్ది మురళీ కృష్ణ, కొల్లూరి జితేందర్,పెద్ది గోపికృష్ణ , కటకం సాయిరాం, రాపాల మహేందర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు....

## పోలీస్ స్టేషన్ లో రాఖీ వేడుక.... సోదర ప్రేమకు ప్రతీకగా రాఖీలు

కమలాపూర్, ప్రభాత వార్త:

రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ కమలాపూర్ స్కూల్ పిల్లలు పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఎస్ఐ అనంతగిరి మధు కి, సిబ్బందికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ పిల్లలకు నోటు బుక్కులు, పెన్నులు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలు సంతోషంగా పాల్గొని, పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి, వారి మధ్య సోదర ప్రేమను చాటుకున్నారు. ఎస్ఐ పిల్లలకు బహుమతులు అందజేయడం ద్వారా వారి మధ్య ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమం రాఖీ పండుగ యొక్క నిజమైన ఆనందాన్ని, ప్రాముఖ్యతను తెలిపింది.



చొప్పదండి వార్త



## నేడు మల్యాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం లోని మల్యాల, తక్కల్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లలో శనివారం రోజు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మల్యాల ఏ ఈ దయానంద్ తెలిపారు, దీనివలన మల్యాల, ముత్యంపేట, రాజారం, నూ కపల్లి మల్యాల క్రాస్ రోడ్ తక్కలపల్లి, మేడం పల్లి, మామిడి మానాల గ్రామాల గృహ వినియో దారులతో పాటు వ్యవసాయబావులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు,

## సిద్ధార్థ లో రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ముందస్తుగా నిర్వహించారు ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్న చెల్లెల అను బంధానికి ప్రతీక గా ఈ రక్షాబంధన్ వేడుకలు నిలుస్తాయని విద్యార్థులకు సూచించారు రక్షాబంధన్ విలువల్ని విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రక్షాబంధన్ ధరించుకొని సంస్కృతిని చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం లోని మల్యాల, ముత్యంపేట లో ఇటీవల మృతి చెందిన ముకుంద ఆది రెడ్డి, పోతుగంటి భీమయ్య, కాలి కంటి బుచ్చవ్వ, బూస అంజయ్య లకు చెందిన కుటుంబ సభ్యులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం పరామర్శించారు, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంతేకాకుండా ముత్యంపేటకు చెందిన నిరుపేద జీవనోపాధి కోసం దుబాయి వెళ్లి అక్కడ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో ఉందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యం వారి కుటుంబానికి 10 వేల నగదును కూడా అందజేశారు, కార్య క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల శాఖ అధ్యక్షులు శనిగరపుతిరుపతి, నాగులపేట సంజీవ్, సంత ప్రకాష్ రెడ్డి, మేక లక్ష్మణ్, నక్క అనిల్, రాజేశ్వర్ రెడ్డి, రాజ లింగం, శ్రీనివాస్ రెడ్డి, మురళి, నాగరాజ్, విజయ్, ఇమామ్ పాల్గొన్నారు

## దాసరి ఫిలిం అవార్డు అందుకున్న సతీష్ కు సన్మానం

ప్రభాతవార్త కొనరావుపేట:



దాసరి నారాయణరావు యువ ప్రతిభశాలి అవార్డు పొందిన మానం సతీష్ ను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన మానం సతీష్ కు కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన క సినిమా ఈ ఏడాదిలో నిర్వహించిన దాసరి నారాయణరావు ఫిలిం అవార్డులో ఎంపికై బెస్ట్ సినిమాటోగ్రఫీ కేటగిరిలో అవార్డు సాధించడం పట్ల సతీష్ ను ఘనంగా సన్మానించారు అనంతరం గ్రామస్తులు అభినందించారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా వరలక్ష్మి శుక్రవారం పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి ఆలయంలో అర్చకులు వరలక్ష్మి శుక్రవారం పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు మహాలక్ష్మి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకొని ఒడి బియ్యం, కుంకుమ పూజలు చేసుకున్నారు.

## నేత కార్మికుల సన్మానించిన బాలసురక్ష సమితి నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులు, చేతివృత్తులవారిని శుక్రవారం సన్మానించారు భారత్ సురక్ష సమితి నాయకులు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని చేనేత కార్మికులను సన్మానించారు నాయకులు మాట్లాడుతూ ఈ భారతదేశంలోని చేనేత కార్మికుల కృషికి గుర్తింపు ఇవ్వడం ద్వారా వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని చేనేత రంగాన్ని ప్రోత్సహించడం , హస్తనిర్మిత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం, యువతలో చేనేత రంగం పట్ల అవగాహన పెంపొందించూ కోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరిపిందన్నారు. చేనేత రంగం గ్రామీణ భారతదేశానికి ముఖ్యమైన ఉపాధి మార్గంగా ఉందని తెలిపారు. చేనేత వస్త్రాలు పర్యావరణహితమైనవి, ఆకర్షణీయమైనవి మన చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకురావచ్చునీ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువులు చేనేత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గంగాధర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చీట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,బొజ్జెట్టి ప్రభాకర్ , నారెందులా శ్రీనివాస్,వేముల దేవరజం ,ఎడమల వెంకట్ రెడ్డి, బండి సత్యనారాయన, అడ్వకేట్ మహేందర్,వీరన్న ,బండారి మల్లికార్జున్,విటల్ ,కొత్తకొండ బలాన్న,గాడను భుమన్న, బొందుకూరి శ్రీనివాస్,రామచంద్రం , ఎల్ఐసి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన ఈఓ

వేములవాడ, ప్రభాతవార్త.



శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని ఈఓ రాధాబాయి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రాకపోకలను సమీక్షించి, ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు గూడేపు వెంకట ప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ మరిపెల్లి లక్ష్మినారాయణ, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

## గోసంతతిని కాపాడాలని గోరక్షాబంధనం

వేములవాడ, ప్రభాతవార్త.



విశ్వహిందూ పరిషత్ ప్రారంభమై 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా భారతీయ గోసంతతిని కాపాడాలని, గోవులను రక్షించాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో గోరక్షాబంధనం శుక్రవారం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ గోరక్ష సభ్యులు ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులకు రాఖీ వితరణ చేసి రక్షాబంధనం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రాజన్న సిరిసిల్ల విశ్వహిందూ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి అశోక్, వేములవాడ పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, సిరిసిల్ల గోరక్ష ప్రముఖ్ సంతోష్, లక్ష్మణ్, సందీప్ తదితరులున్నారు.

## లోత్తునూరులో పెళ్ళింట విషాదం

**- పెళ్లయిన రెండు రోజులకే**

**నవ వధువు రోడ్డు ప్రమాదంలో మృతి**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని లోతునూర్లో పెళ్లి జరిగిన రెండు రోజులకే నవవధువు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పెళ్ళింట విషాదం నెలకొంది. ఈనెల ఆరవ తేదీన లోత్తునూరు గ్రామానికి చెందిన చిరుత రాజు చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని అఖిలతో చొప్పదండిలోని ఓ ఫంక్షన్ హాల్లో వివాహం జరిగింది. అఖిల ఉస్మానియా పీజీ ప్రవేశ పరీక్ష రాసేందుకు శుక్రవారం నవ దంపతులు ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళ్లారు. పరీక్ష ముగిసిన అనంతరం తిరిగి వస్తుండగా తిమ్మాపూర్ రోడ్డు వద్ద లారీ ఢీకొనడంతో నవవధువు అఖిల అక్కడికక్కడే మృతి చెందింది. కాళ్ల పారాణి ఆరకముందే నవ వధువు మృతితో పెళ్ళింట విషాదం నెలకొంది.

## కథలాపూర్ ఎంపీఓకు కోరుట్ల ఎంపీఓగా అదనపు బాధ్యతలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలం నూతన ఎంపీఓగా కథలాపూర్ ఎంపీఓ రాజశేఖర్ కు అదనపు బాధ్యతలు స్వీకరించారు. జోగిన్ పెల్లి గ్రామానికి పర్యటనకు రాగా కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హకీమ్, కారోబార్ అంజయ్య సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి పలు విషయాలు తెలుసు కున్నారు. పారిశుద్ధ్య పనులు సరిగా చేయాలని సిబ్బందికి సూచించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు.

# వేములవాడ వార్త

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:





వేములవాడ పట్టణంలోని వివిధ స్కూళ్లలో ఘనంగా ముందస్తుగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలకు ముందు ముందుగా రక్షాబంధన్ విశిష్ట మరియు హిందూ సంస్కృతి సంప్రదాయ వివరించి అనంతరం నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం దేశానికి రక్ష అనుకుంటూ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు, అర్జున్ సింగ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రహ్మ కుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి, ఆగస్టు08: ప్రభాతవార్త:



చందుర్తి పోలీస్ స్టేషన్ లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సై రమేష్ సిబ్బందిలకు బ్రహ్మకుమారీ సువర్ణ ఆధ్వర్యంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషాలతో మనుషుల జీవించాలన్నారు. సోదరి సోదరుల అనుబంధానికి గుర్తు రక్షాబంధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు దేవరాజం, రంగస్వామి బ్రహ్మకుమారీ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదు

చందుర్తి, ఆగస్టు08: ప్రభాతవార్త:

ఆటోలు, మినీ టాటా ఏసీ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు, విద్యార్థులను తీసుకెళ్తే ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఆటో డ్రైవర్లు, యూనియన్ ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీవో నిబంధన ప్రకారం ఆటోలు నడుపుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు, వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# నాన్నకు ప్రేమతో కన్నీటి లేఖ : నాన్నా నిన్ను చివరిచూపు చూస్తానా..?

**మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కూతురు స్నేహలత**

**మంథని,ప్రభాతవార్త:**
మంథని మండలం శాస్త్రులపల్లి వాస్తవ్యులు భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పోలీట్ బ్యూరో సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూతురు స్నేహలత రాసిన లేఖ శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నేను క్షేమం... యుద్ధంలో ఉన్న నీ క్షేమాన్ని కోరటం అత్యాశే అవుతుంది. నిన్ను చూసే, నీతో మనసారా మాట్లాడే అవకాశం నాకెలాగూ లేదు. కనీసం నిన్ను చివరిచూపు చూస్తానో లేదోననే ఆందోళనతో... ఈ బహిరంగలేఖ రాస్తున్నాను. మొన్న నంబాల కేశవరావు అంకుల్‌ను అనాథగా దహనం చేసిన తర్వాత కనీసం నీ పార్థివదేహాన్ని చూడగలననే ఆశ కూడా కోల్పోయాను. నీతో ఇలా సంభాషించవలసి రావటమే అతి పెద్ద విషాదం. గత సంవత్సరం జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో నీవే మరణించావని వార్త పొక్కింది. అది నిజమో, కాదో తేల్చుకోలేక వారం పాటు బాధాతప్త హృదయంతో ఉండిపోయాం. ఎన్‌కౌంటర్ వార్త విన్నప్పుడల్లా మా ఇద్దరు పిల్లలు తాత ఎలా ఉంటాడమ్మా అని అడుగుతున్నారు. సరిగ్గా నలభై ఏళ్ల కిందట నాన్న ఎలా ఉంటాడమ్మా అని నేను మా అమ్మని అడిగిన రోజులు నా స్మృతిపథంలోకి వచ్చాయి. కాలం చూడు ఎలా గడిచిపోయిందో. నీవు అజ్ఞాతంలోకి వెళ్లి యాభై ఏళ్లు గడిచాయి. మొన్న ఎవరో అంటే విన్నాను నీవు, మల్లోజుల కోటేశ్వరరావు, గణపతి అంకుల్ మొదటితరం నాయకులని. మీ జీవితంలో మూడోవంతు ప్రజలకు అంకితం చేసారు. ఏ మనిషికైనా ఇలాంటి జీవితం అరుదుగా లభిస్తుంది. స్వాతంత్ర్య పోరాటంలో వీరుల గాథలను పుస్తకాలలో చదివాను. ఇప్పుడు స్వయంగా నా తండ్రే అలాంటి చరిత్రలో భాగమైనందుకు గర్వంగా ఉంది. నేను పుట్టేనాటికే నీవు విప్లవాన్ని ప్రేమించావని అమ్మ చెప్పింది. అంతకు మునుపే నీవు అమ్మను ప్రేమించావు. ఆమె నిన్ను, నీవు కోరుకున్న విప్లవాన్ని ప్రేమించి, పొత్తిళ్లలో ఉన్న నన్ను వదిలివేసి నీతో వచ్చింది. తల్లీ తండ్రీ ఉండి కూడా అనాథలా బతికాను. నిరాదరణ, ఈసడింపులు జీవితాన్ని వెక్కిరించాయి. దుఃఖం కట్టలు తెంచుకొని నిద్రలేని రాత్రులు నాతో సహవాసం చేశాయి. బంధువులకు భారమైనప్పుడల్లా నేను గూడులేని పక్షినే. ఆరేళ్ల వయసులో అనుకుంటాను నేనున్న చోటుకు సంవత్సరం తర్వాత ఒకరోజు అమ్మ వచ్చింది. నేను అమ్మను గుర్తుపట్ట లేదు. యథాలాపంగా నా ఆటలో నేను మునిగిపోయాను. ఆమె నా దరిచేరి అక్కున చేర్చుకొని నేను మీ అమ్మనని చెప్పింది. ఈ ప్రపంచంలో ఏ తల్లికి అలాంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాను. ఇక ఆ తర్వాత అమ్మ కూడా నా దగ్గరకు రావటం తగ్గిపోయింది. నేను అక్షరాలు నేర్చుకుంటున్న సమయంలోనే నా బాగోగులు చూసుకుంటున్న వారిని వదిలి మరో చోటుకు పంపించారు. హాయిగా అమ్మ ఒడిలో నిద్రించవలసిన వయసు, చందమామ కథలు వినవలసిన సమయం, గోరుముద్దలు తినవలసిన కాలంలో బతుకు చితికి, కన్నీళ్లు మింగాల్సి వచ్చింది. బాలకార్మికురాలి పాత్రలోకి జీవితం తర్జుమా అయింది. ఉదయాన్నే నిద్రలేచి, నా వయసుకు తగని పనులు చేసి, అప్పటికే అలసిపోయి బడికి వెళ్లేదాన్ని. కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర నాకు చాలా దూరంగా ఉండిపోయాయి. పారిపోవాలని ఉండేది కానీ గమ్యం తెలియదు. చనిపోవాలని అనిపించేది కానీ మార్గం తెలియదు. అప్పుడప్పుడు ఊళ్లోకి వచ్చే నీ సహచరులు కనుక్కునే యోగక్షేమాలే నాకు లభించే ఊరట. ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లో డాక్టర్ కావాలని ఉండేది కానీ, నాకు సరైన దారి దొరకలేదు సరికదా దారిచూపేవాళ్లూ లేరు. అప్పుడనిపించింది. అందరిలాగా నాకు అమ్మా నాన్న ఉంటే ఇష్టమైన చదువు దొరికేది కదా! అని. అంతిమంగా నావి అస్థిరమైన వానాకాలం చదువులయ్యాయి. నా ప్రమేయం లేకుండానే నేను ఉండే స్థలం, చదువు నిర్ణయం జరిగి మారుతుండేవి. అలా హైదరాబాద్ నగరానికి మారిపోయాను. లక్షలాది మంది అనాథలను, వలస కార్మికులను తన ఒడిలో చేర్చుకున్న ఈ నగరం నాకింత చోటిచ్చింది. కాస్త జీవితాన్నిచ్చింది. కొంత జ్ఞానాన్నిచ్చింది. కొత్త స్నేహాలు, రాజకీయాలు, సామాజిక చలనాలు, ఆచరణ, అధ్యయనం నాకింత మనోధైర్యాన్ని ఇచ్చాయి. ప్రపంచం అర్థమయ్యేకొద్దీ సాంత్వన లభించింది. సరిగ్గా ఈ సమయంలోనే నా జీవితాన్ని అల్లకల్లోలం చేసిన పిడుగులాంటి వార్త విన్నాను. చంటి పిల్లగా నన్ను వదిలేసి పోయిన మా అమ్మ ఎన్‌కౌంటర్ అయింది (ఆగస్టు 13, 1998). అది జరిగిన నెల రోజులకు నాకు ఆ విషయం తెలిసింది. అనాథ శవంగా మా అమ్మ మిగిలిపోయింది. ఆమెను ఎవరో ఖననం చేసారు. పిచ్చిదానిలా హైదరాబాద్ రోడ్లు పట్టి తిరిగాను. రాత్రి, పగలని తేడా లేకుండా సంచరించాను. నిద్రాహారాలు మాని దుఃఖాన్ని ఆశ్రయించాను. ఒంటరిదాన్ని అయిపోయాను. కనిపించని శత్రువుతో మౌనంగా యుద్ధం చేసాను. తండ్రి ఉండీ రాలేడు. తల్లి మరణించింది. ఈ జీవితం ఎందుకని ఎన్నిసార్లు అన్పించిందో! ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో సీటురావటం నా జీవితానికి చుక్కానిలా అన్పించింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం కావటం వలన మామూలు మనిషిని కాగలిగాను. కానీ నేను పెళ్లి చేసుకున్న రోజు నీవు నా పక్కన ఉంటే ఎంత బాగుండునో కదా! నీ మనుమరాలు నా కడుపులో పడినప్పుడు ఈ వార్త నీతో చెప్పాలని ఎంత ఆశపడ్డానో... అందరు స్త్రీల వలె తల్లిదండ్రుల చేతుల మీదుగా నాకు సీమంతం జరగాలని ఎన్నిసార్లు అన్పించిందో. బాలింత వాసన తీరక ముందే నా బిడ్డకు నేనే స్నానం చేయించుకోవలసి వచ్చింది. నీ చేతుల్లో ఆడుకోవాలని, నీ భుజాల మీద కూర్చోవాలని, నీ వేలుపట్టి నడవాలని ఎన్నోసార్లు కోరుకున్నాను. కనీసం నా పిల్లల్కైనా నీవు ఎత్తుకుంటే చూసి మురిసిపోవాలని భావించాను. డియర్ నాన్న, నేను కోరుకున్నవేవీ జరగలేదు, జరుగుతాయనే నమ్మకం లేదు. కానీ నీవు, నీ సహచరులు క్షేమంగా ఉండాలని, నీకు ఏ ప్రమాదం జరగకూడదని బిడ్డగా నా కోరిక. నీవు కోరుకున్న పోరాటం జయాపజయాలతో నిమిత్తం లేకుండా, విరామమెరుగని నీ ప్రయాణంలో మా నాన్న హీరోన్నేనని నా పిల్లలకు చెప్పే రోజొకటి ఉంటుందని మాత్రం చెప్పగలను. నీవు మల్ల రాజిరెడ్డివో, మీసాల రాజన్నవో, సాయన్నవో, సంగ్రాంవో, మురళివో నాకు తెలియదు. నాకు మాత్రం బాపువే అంటూ స్నేహలత రాసిన లేఖ సంచలనం సృష్టించింది.



# అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా పాల్పడుతున్న వారిపై కేసు నమోదు

**మంథని రూరల్ ,ప్రభాతవార్త:**
మంథని మండలం, కన్నాల గ్రామం శివారు లోని మల్లయ్య ఇటుక బట్టి లో గోదావరి నది నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా తరలించి అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ రమేష్ తెలిపారు. అక్రమంగా ఇసుకను జెసిబి సహాయంతో రెండు టిప్పర్ లలో ఇసుకను జగిత్యాల కు అక్రమంగా తరలిస్తున్న రెండు టిప్పర్లను జెసిబి తో పాటు, ఇసుక డంపును సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు అని తెలిపారు. కేసు నమోదు అయిన వారిలో వాసం సతీష్ ,ముష్కి రాజ్ కుమార్, ఎర్రం సంతోష్, తనుగుల మహేష్, తన్నీరు మల్లికార్జున్ , పొట్ల రాజశేఖర్ , పోయిల భాస్కర్, పిక్కల మల్లయ్య అదేవిధంగా మంథని మండలంలోని ప్రజలు ఎవరైనా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నిలువ చేసి తరలించిన వారిపైన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.





# బెయిల్ ఆలస్యంతో ఆరోగ్యం క్షీణించి

**బీఆర్ఎస్ నాయకుడులక్ష్మీనారాయణ మృతి**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**
చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, ప్రాథమిక సహకార సంఘం మాజీ డైరెక్టర్, భారతీయ జనతా పార్టీ మండల మాజీఅధ్యక్షులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు దుద్దేల లక్ష్మీ నారాయణ (55) గత పది రోజుల నుండి తీవ్ర అనారోగ్యం తో బాధ పడుతూ కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, లైఫ్ లైన్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ గురువారం రోజు రాత్రి హైదరాబాద్ నిమ్స్ లో తుది శ్వాస విడిచి కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దాదాపు అయిదు సార్లు హార్ట్ స్ట్రోక్, అయిదు స్టంట్లతో దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలు ఉన్న మృతుడు లక్ష్మీ నారాయణ స్థానిక ఒక పంచాయతీ లో పెద్ద మనిషిగా ఉండి, అతడి మరణానికి కారణం అనే అభియోగ మరణ వాంగ్మూలంతో పోలీస్ కేసు నమోదు కాబడి జైలుకు వెళ్ళాడు. జైలుకు వెళ్ళిన అనంతరం అనారోగ్య సమస్యలు మరింత జటిలం కావడం, బెయిల్ రాకకు కూడా సమయం పట్టడంతో తీవ్రంగా అనారోగ్యం తో పోరాడి తనువు చాలించి కన్నుమూశాడు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ శుక్రవారం రోజున లక్ష్మీ నారాయణ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. తాను పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నాను అంటూ బలవన్మరణం చెందిన ఆ కుటుంబం, అనారోగ్యంతో బాధపడి సకాలంలో బెయిల్ రాకపోవడంతో మరణించిన ఈ కుటుంబం శోక సంద్రం లో మునిగి పోయిన వైనాన్ని గ్రామస్తులు తలుచుకొని దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీ నారాయణ అంత్యక్రియలు అశ్రు నాయనాల నడుమ శుక్రవారం రోజున రేకొండ గ్రామం లో జరిగాయి.



# రైతులు పునరుత్పాదక వ్యవసాయ పై అవగాహన కలిగి ఉండాలి

**మంథని రూరల్ , ప్రభాతవార్త :**



మంథని మండలం లోని ఆరేంద గ్రామంలో పునరుత్పాదక వ్యవసాయం (ఆర్‌ఏ)ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు పత్తి యాజమాన్యం పథకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫీల్డ్ ఫెసిలేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ పునరుత్పాదక వ్యవసాయం వల్ల రైతులు ఆరోగ్యంతో పాటుగా పర్యావరణం మెరుగవుతుందని రైతులకు లాభాలు ఎన్నో చేకూరుతాయని రైతులు రసాయన ఎరువులు వాడేటప్పుడు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి అంతర పంటలు వేసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాల గురించి మరియు రసాయన మందులకు బదులుగా వేప నూనె వావిలాకు కషాయాలు పిచికారి చేసుకోవాలని 45 రోజుల వరకు ఎటువంటి పురుగు మందులు పిచికారి చేసుకోకూడదని పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు పి పీ ఈ ధరించాలని ఒకే గ్రూప్ కు చెందిన పురుగు మందుల మళ్లీ మళ్లీ పిచికారి చేయకూడదని అది అత్యంత విషపూరితమైన పురుగుమందులను వాడకూడదని రైతులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలెటర్లు రాజశేఖర్ మధుకర్ మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# అచీవర్స్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**




కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను చాలా ఘనంగా శుక్రవారం నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రక్షాబంధన్ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా కుటుంబ విలువలు విద్యార్థులకు తెలియవస్తాయని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ రాఖీపూర్ణిమ సోదర సోదరీమణుల ప్రేమ అనురాగాలకు ప్రతీక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నానో ఎరువులతో రైతులకు లబ్ధి చేకూరుతుంది

ధర్మపురి,ప్రభాతవార్త:



నానో ఎరువుల వాడకంతో రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ అన్నారు. ధర్మపురి మండలంలోని నర్సయ్యపల్లె రైతు వేదికలో గురువారం ఇస్కో సంస్థ ఆధ్వర్యంలో ధర్మపురి డివిజన్ పరిధిలో గల వ్యవసాయ శాఖ అధికారులకు, సిబ్బందికి నానో ఎరువులపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఇట్టి సమావేశంలో డి ఎ వో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన రసాయనిక ఎరువులను మాత్రమే రైతులు వాడాలని సూచించారు. మోతాదుకు మించి ఎరువులను వాడితే భూసారం తగ్గిపోతుందని , అందుకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులు వాడాలని పేర్కొన్నారు. నానో ఎరువుల వాడకంతో పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా భూసారం పాడవకుండా కాపాడుతుందని అన్నారు. ఏ డి ఏ రామచంద్ర మాట్లాడుతూ నేల ఆరోగ్యంగా ఉంటేనే మానవాళికి మనుగడ ఉంటుందని సూచించారు. అలాగే ఇస్కో సంస్థ జిల్లా మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ నానో ఎరువులు వాడే రైతులకు ఉచితంగా బీమా సౌకర్యం సైతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం .. కొరడా ఝులిపించిన కలెక్టర్

### అలసత్వం ప్రదర్శించిన ఎవరికైనా ఇది తప్పదని హెచ్చరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ లను జిల్లా కలెక్టర్ !! స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్ డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం , టి యు ఎఫ్ ఐ డి సి తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం కారణంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ . హనుమంత రావు నాయక్ సేవలను సరెండర్ చేస్తూ ఆయన స్థానంలో మరొక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను నియమించవల్సిందిగా పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ - ఇన్ - చీఫ్ ను కోరినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవల్సిన పారిశుద్ధ్య పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంతో పాటు తనకు కేటాయించిన డివిజన్ లలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినందుకు సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్ ను సరెండర్ చేస్తూ తన స్థానంలో మరొక సానిటరీ ఇన్స్పెక్టర్ ను నియమించాలని సి డి ఎం ఎ ను కోరినట్లు తెలిపారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్టు రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -పాల్గొన్న జగిత్యాల జర్నలిస్టులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వార్త బ్యూరో ఇన్చార్జ్ , సీనియర్ జర్నలిస్టు ఎల్లాల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద పాత్రికేయ మిత్రులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేయగా మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో పాటు , ఉన్నత పదవులు అధిరోహించాలని , ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో టి యూ డబ్ల్యూ జె జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షుడు హైదర్ అలీ , కోశాది . కారి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి రాజకుమార్, సీనియర్ పాత్రికేయులు అంజయ్య,లక్ష్మారెడ్డి, వెలుగు రాజేష్, కళాశ్రీ సత్య నారాయణ హనుమంతు పటేల్, తోట మల్లికార్జున్, విశ్వహిందూ పరిషత్ నాయకులు అరుణ్, పరంధాం, భారత సురక్ష సమితి జిల్లా కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పడిన భారీ వృక్షం

గొల్లపల్లి , ప్రభాతవార్త :

జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై మండలంలోని చందోలి వద్ద శుక్రవారం రాత్రి రోడ్డుపై భారీ వృక్షం పడింది. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.భారీ వృక్షం రోడ్డుపై పడి రాకపోకలకు అంతరాయం కలగడంతో విషయం తెలుసుకున్న చెందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ పోలీసులకు సమాచారం అందించారు అనంతరం ఎక్సా వెటర్(జేసిబి) సహాయంతో చెట్టును తొలగించారు. గ్రామస్తులు, వాహనదారులు, పోలీస్ సిబ్బంది రవీందర్ ను అభినందించారు

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మోతే పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజున జగిత్యాల పట్టణం రూరల్ అర్బన్ మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా రూ.36.66 లక్షల చెక్కులను పంపిణీ చేశారు మీ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తుందని సేవ కార్యక్రమాల ద్వారానే రాజకీయాల్లో గుర్తింపు వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం బాలే శంకర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ దూమల రాజ్ కుమార్ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టిఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా అదనపు కలెక్టర్ శ్రీమతి బి ఎస్ లత,ఆర్ డి ఓ మధుసూదన్ పాల్గొ న్నారు. అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ రాఖీ పండుగ అంటే సోదరి, సోదరుల మధ్య ఉన్న ప్రేమానుబంధాలకు ప్రతీక. ఈ పవిత్రమైన రోజున, మనమందరం మన సోదర సోదరీమణులతో కలిసి సంతోషంగా గడుపుదామని అన్నారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు ఆర్ డి ఓ మధుసూదన్ గారు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ, వారి కుటుంబ సభ్యులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏఓ. షాదాబ్ హకీమ్, జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, మెప్మా ఏ ఓ శ్రీనివాస్, టిఎన్జీఓ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, ఖాజిమ్, రవి కుమార్, సుగుణాకర్, ప్రమోద్, మునిందర్, మహేష్, గణేష్, సాయి చరణ్, మమత, శైలజ, శ్రావణి, భాగ్య లక్ష్మి, నిర్మల, శ్రీలక్ష్మి ్ర, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, సృజన, శంకరమ్మ, లావణ్య, భాగ్య, విజయ, రజియా ఉద్యోగులు పాల్గొన్నారు.




## చెక్ డ్యాం నిర్మాణం త్వరితగతిగా పూర్తి చేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



చెక్ డ్యాం నిర్మాణాన్ని త్వరితగతిగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా డిఆర్డిఏ రఘువరన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామ పరిధిలో గల అటవీ ప్రాంతంలో నిర్మించనున్న చెక్ డ్యాం నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు.అంతకుముందు ధర్మపురి పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించి పాఠశాలలో గల సౌకర్యాలను, సమస్యల్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి మధ్యాహ్నం భోజనంలో పాల్గొన్న ఆయన పాఠశాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఏపీఓ సృజన్ సిబ్బంది ఉన్నారు.


## నేడు శివ భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపేట గ్రామంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శివ భక్త మార్కండేయ ఆలయంలలో ఉదయం అర్చన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని,భక్తులందరు ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆ దేవుని దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ ,సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కి తరలి రావాలి

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండల కేంద్రం లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ గౌడ సంఘం అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు సమావేశంలో ఈ నెల 13వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి గౌడ కుల బాంధవులు సర్వాయి పాపన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నెల కోల్పడానికి మండల గౌడ సంఘం ఏకగ్రీవంగా తీర్మానించి నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు తోడేటి శేఖర్ గౌడ్,మండల అధ్యక్షులు మోత్కూరి ప్రసాద్ గౌడ్ ఆయా గ్రామాల అధ్యక్షులు భైరవేని మహేష్ గౌడ్,గంగాధరి గంగాధర్ గౌడ్, దశ గౌడ్, శీలం రాజేందర్ గౌడ్, కందుల శంకర్ గౌడ్, గంగాధర్ గౌడ్,. జలంధర్ లింబాద్రిగౌడ్, శ్రీనివాస్ గౌడ్ సాయి గౌడ్,మధు గౌడ్ దుర్గయ్య, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ

ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి
రాష్ట్రంలో "తోషిబా" రూ.347 కోట్ల పెట్టుబడి
రూ.177 కోట్లతో ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ
రూ.65 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్
రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ యూనిట్
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి, ప్రభాతవార్త:





తెలంగాణను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారంలోని తోషిబా ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో రూ.347 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈహెచ్ వి పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీఆర్జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, సర్జ్ అరెస్టేర్ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారిందని, 2024 25లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లని, ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదేనని, 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చన్డైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయని. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతమని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని వివరించారు. 2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు అవుతుందని ఆర్థిక సర్వే(2024 25) లెక్క తేల్చిందని, ఈ డిమాండ్‌ను అందిపుచ్చుకొని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను తీసుకొచ్చామని, ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని, 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. బ్యాటరీలు, పవర్ కాంపోనెంట్స్, స్మార్ట్ గ్రిడ్స్ తదితర రంగాల్లో తోషిబా లాంటి దిగ్గజ సంస్థలను తెలంగాణాకు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్ల ఏర్పాటు చేయబోతున్నామని, స్మార్ట్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం తోషిబా తెలంగాణ ఆర్ అండ్ డీ హబ్‌కు శ్రీకారం చుట్టబోతున్నామని, క్లీన్ టెక్, సెమీ కండక్టర్స్, రోబోటిక్స్, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ లో పెట్టుబడులకు తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, ఈ వేదిక ద్వారా జపాన్ కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి మన యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతోనే అంతర్జాతీయ, జాతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నామని, కానీ.. కొందరు కావాలని పని గట్టుకొని వాటిని ఉత్తుత్తి ఎంవోయూలు అంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ విమర్శలకు ఈరోజు మేం కాదు, తోషిబా కంపెనీనే మీకు ధీటైన సమాధానం ఇస్తుందని అన్నారు. ఈ ఏప్రిల్‌లో జపాన్ పర్యటనలో రూ.562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందని, బుల్లెట్ ట్రైన్ స్పీడ్‌తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వి పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నామని, రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్‌ను ప్రారంభించుకున్నామని, ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి, ఐటి శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక అండ్ డెవలప్మెంట్ మంత్రి క్యోకో హోకుగో, తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ హిరోషి కనేటా, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.


# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి
-నగరంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యత కల్పించాలి
-రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ శ్రీహర్ష

గోదావరిఖని ,ప్రభాతవార్త:

గోదావరిఖని జనరల్ ఆసు పత్రిలో క్రిటికల్ కేర్ భవనం నిర్మాణం పెం డింగ్ పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్





కోయ శ్రీ హర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తబిత ఆశ్రమం, రామగుండం మున్సిపల్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ మధుమేహం ఉన్న వారికి అవసరమైన మందుల కిట్ అందించి మందులు వాడేలా రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఏ.ఎన్.ఎమ్, ఆశా కార్యకర్తల పనితీరు ప్రతివారం సమీక్షి ంచాలని అన్నారు. పి. హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్ లలో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, ప్రసవాలు పెంచాలని అన్నారు. జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలని అన్నారు. ఆసుపత్రిలో సమస్యల పట్ల కమిటి ఏర్పాటు చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి వర్షాకాలంలో అధికంగా జరిగే అవకాశం ఉన్నందున తబిత ఆశ్రమంలో ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అధికారులతో చర్చించి వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సిజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, వైద్య అధికారులు డాక్టర్ అతుల్య, డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటాం

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ పరిధిలోని పలు వీధులలోని సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని పలు వీధుల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ధర్మపురి పట్టణంలో గురువారం కురిసిన భారీ వర్షానికి మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డుల్లో గల కాశెట్టి వాడలోని కొందరి ఇళ్లలోకి వరద నీరు రావడంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ కాశెట్టి వాడను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్ నిర్మాణం తోపాటు సీసీ రోడ్లు నిర్మాణాలను చేపట్టి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. తాత్కాలిక పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్, చిపిరిశెట్టి రాజేష్ తదితరులు ఉన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యంతోనే ఆర్థిక సాధికారత

-అన్నారంలోశుక్రవారం సభ -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

మానకొండూర్, ప్రభాతవార్త:

మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటేనే వారి ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందని, అందువల్ల ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయతీలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముందుగా శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. అనంతరం సభలో పలువురు మహిళలు శుక్రవారం సభ నిర్వహణ పట్ల తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ అన్నారం గ్రామ మహిళల్లో ఎంతో చైతన్యం నింపిందని, వారి ఉపన్యాసం ద్వారా ఈ విషయం తెలుస్తుందన్నారు. మిగతా గ్రామ మహిళలకు అన్నారం మహిళలు ఆదర్శనీయమని తెలిపారు. మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారి అభివృద్ధి, తద్వారా కుటుంబ, గ్రామ అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధ్యమని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నారంలో 1544 మంది మహిళలకు గాను 1200 మంది ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకోవడం సంతోషదాయకమన్నారు. మిగిలిన వారు కూడా ఈ సదుపాయం వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో బరువు తక్కువగా ఉన్న శిశువులు 14 మంది ఉన్నారని, వారి పట్ల అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి సాధారణ బరువు తీసుకువచ్చేలా చూడాలని అన్నారు. అంగన్వాడీల్లో ఎంతో బలవర్ధకమైన ఆహారం అందుతుందని, అందువల్ల గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు ఇచ్చే ఆహారం స్వీకరించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నడుస్తున్న అంగన్వాడీల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం పలువురు గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, సిడిపిఒ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, అంగన్వాడి సూపర్వైజర్, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.



